19వ వసంతంలోకి..

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ప్రకాశం
బాపట్ల

శనివారం | 27 డిసెంబరు 2025 | పేజీలు 8



## మత్స్యకారులకు అండగా ప్రభుత్వం

**మత్స్యసంపద పెంపునకు ప్రభుత్వం ప్రత్యేక కృషి**

**త్వరలో సబ్సిడీతో బోట్లు, ఇంజన్లు, ఆటోలు అందజేస్తాం**

**మత్స్యకారులకు వలలను పంపిణీ చేసిన మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి**

టంగుటూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో మత్స్య సంపద పెంపునకు, మత్స్యకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి అన్నారు. ప్రధాన మంత్రి మత్స్యయోజన పథకం కింద మత్స్యకారులకు తూర్పునాయుడుపాలెంలోని ఆయన స్వగృహంలో శుక్రవారం ఆయన వలలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాలవీరాంనేయస్వామి మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమానికి తమ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ మత్స్య సంపద పెంపునకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఏడు మంది సంప్రదాయ మత్స్యకారులకు ఒక్కొక్క యూనిట్ 2.43 లక్షల విలువైన వలలను అందించడం జరిగిందన్నారు. త్వరలోనే మత్స్యకారులకు బోట్లు, ఇంజన్లు కూడా అందజేయనున్నట్టు తెలిపారు. మత్స్యకారులకు 50 సంవత్సరాలకు పింఛన్ అందిస్తున్నామన్నారు. మత్స్యకారులు తమ ఆదాయాన్ని పెంపొందించుకోవడానికి ఎన్నో పథకాలను అమలు చేస్తున్నామన్నారు. సీఫీడ్ ద్వారా మత్స్యకారులు ఆదాయం పొందాలన్నారు. 40 శాతం రాయితీపై త్వరలో మత్స్యకారులకు ఆటోలు అందచేస్తామని చెప్పారు.





## పేదల ఆరోగ్యానికి తొలి ప్రాధాన్యత

**ప్రభుత్వాసుపత్రుల్లో కార్పొరేట్ వైద్యసేవలు**

**ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి**

**కొండేపి ఆసుపత్రిలో డయాలసిస్ యూనిట్, ఐపి బ్లాక్, మెయిన్ గేట్ నిర్మాణ పనులు పూర్తి చేయాలి**

**జిల్లా వైద్యాధికారుల సమీక్షలో మంత్రి డాక్టర్ స్వామి**

టంగుటూరు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. శుక్రవారం టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెం క్యాంప్ కార్యాలయంలో ప్రకాశం జిల్లా వైద్యశాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఒంగోలు రిమ్స్‌లో వాటర్ సప్లయి, ఎలక్ట్రిక్ మరమ్మత్తు పనులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. కొండపి ప్రభుత్వాసుపత్రిలో డయాలసిస్ యూనిట్, ఐపీ బ్లాక్, మెయిన్ గేట్ నిర్మాణ పనులపై చర్చించారు. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలన్నారు. సింగరాయకొండలో నిర్మించనున్న ఆయుష్ భవనాలకు మంత్రి స్థలాన్ని ఎంపిక చేశారు. నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించి త్వరగా వీటిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి స్వామి అధికారులను ఆదేశించారు.

## వైసిపిని వీడి.. జనసేనలో ఊగిసలాట!

మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్‌రెడ్డి వైసీపీని వీడి. జనసేన గూటికి చేరినా... పరిస్థితులేమీ అనుకూలించడం లేదంట! ఆయన జనసేనలో చేరినా.. వైసీపీ కోవర్టునేనని ఇప్పటికీ కూటమి నేతలు ఆరోపిస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు కూడా ఆ పార్టీలో అసంతృప్తి నాయకుడిగానే బాలినేని మిగిలిపోయారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆయన రాజకీయ పరిస్థితి అయోమయంగా ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. కానీ, ఆయన తనకు ఎమ్మెల్సీ వస్తుందని సన్నిహితుల వద్ద చెబుతున్నా.. వైసీపీ ఎమ్మెల్సీగా రాజీనామా చేసి జనసేనలో చేరినా జయమంగళ వెంకటరమణ రాజీనామాను ఆమోదిస్తేనే అది సాధ్యమని జనసేన నాయకులు అంటున్నారు.



- **జనసేనలో బాలినేనికి ఊహించని పరిస్థితులు**
- **బాలినేనికి ఎమ్మెల్సీ దక్కేనా?**
- **వైసిపి కోవర్టు అంటున్న కూటమి నేతలు**
- **ఆయనకు ఇబ్బందులు తప్పవంటున్న జనసేన**

**సూర్యప్రతినిధి, ఒంగోలు**

గత ఎన్నికల తర్వాత.. జనసేన గూటికి చేరిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి రాజకీయ భవిష్యత్తు ఆగమ్యగోచరంగా ఉంది. ఆయన జనసేనలో చేరినా.. వైసీపీ కోవర్టునేనని ఇప్పటికీ కూటమి నేతలు ఆరోపిస్తున్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు కూడా ఆ పార్టీలో అసంతృప్తి నాయకుడిగానే బాలినేని మిగిలిపోయారు. వైసీపీలో మంత్రిగా పనిచేసినా.. తనకు సరైన గుర్తింపు ఇవ్వలేదని.. రెండున్నరేళ్లు మాత్రమే మంత్రి ఇచ్చారని అసంతృప్తి వ్యక్తం చేస్తూ చాలాసార్లు అలకపాన్పు ఎక్కిన సంగతి తెలిసిందే.

ఎన్నికల్లో వైసీపీ ఓడిపోయి కూటమి అధికారంలోకి వచ్చాక పవన్ కల్యాణ్ నేరుగా బాలినేనిని పార్టీలోకి తీసుకున్నారు. ఆయన కూడా ఉత్సాహంగా జనసేనలో చేరారు. బాలినేని జనసేనలో చేరి ఏడాది దాటినా ఇప్పటికీ పార్టీలో

మిగతా 6లో


## వైసిపికి భారీ షాకిచ్చిన 'యాదాల'

**మేజర్ పంచాయతీలో 'సైకిల్' ఎక్కుతున్న సాయికిరణ్**

**నారా లోకేష్ సమక్షంలో కొత్త ఏడాది తొలివారంలో చేరిక**

**ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నేతృత్వంలో రాజకీయ సమీకరణం**

**భారీగా జనాభాతో సైకిల్ ఎక్కనున్న నాయకత్వం**



పామూరు, మేజర్‌న్యూస్: నూతన సంవత్సర ఆరంభంలోనే రాజకీయ వేదికపై సంచలన పరిణామం చోటుచేసుకోనుంది. ప్రముఖ పారిశ్రామికవేత్త, మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్‌గా, వైకాపా మండల యూత్ అధ్యక్షులుగా క్రియాశీలంగా పని చేసిన యాదాల వెంకట సాయికిరణ్ తెలుగుదేశం గూటికి చేరేందుకు దాదాపు సిద్ధమయ్యారు. కనిగిరి ఎమ్మెల్యే, ప్రకాశం

మిగతా 6లో



## నిరుపయోగంగా మున్సిపల్ పార్కు స్థలం

ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: వేలు.. లక్షలు కాదు కోట్లాది రూపాయల విలువైన కార్పొరేషన్ రిజర్వుడ్ పార్కు స్థలాన్ని నగరపాలకసంస్థ అధికారులు గాలికొదిలేశారు. ఎంతో విలువైన స్థలం రోడ్డు పక్కనే నిరుపయోగంగా పడిఉన్నా దాన్ని పట్టించుకున్న నాధుడే లేడు. 2023 ఏప్రిల్ 20న అప్పటి వైసిపి ప్రభుత్వం ఈపార్కు స్థలానికి ప్రహరీ ఏర్పాటు కోసం కార్పొరేషన్ సాధారణ నిధులు నుంచి రూ.40 లక్షలు కేటాయించింది. అప్పటి ఎమ్మెల్యే శంకుస్థాపన అట్టహాసంగా నిర్వహించారు. ఇంత వరకు బాగానే ఉన్నా అక్కడ పార్కు స్థలానికి ప్రహరీ కట్టకపోగా కనీసం ఈ స్థలం నగరపాలక సంస్థకు చెందినది అనే బోర్డు కూడా ఏర్పాటు చేయలేదు. టెండర్లు ఏమయ్యాయో అర్థంకాని పరిస్థితి. సమీపంలో కొందరు స్థలాన్ని ఆనుకొని నిర్మాణాలు చేపడుతున్నారు. ఈక్రమంలో ఎంతో విలువైన కార్పొరేషన్ రిజర్వుడ్ స్థలం ఎక్కడ అక్ర మార్కుల చేతుల్లోకి వెలుతుందేమోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నగరంలోని 32వ డివిజన్ గద్దలగుంట ఎక్స్‌టెన్షన్‌లో

మిగతా 6లో

**గద్దలగుంటలో గాలికొదిలేసిన ఒఎంసి అధికారులు**

**పార్కు ప్రహరీకి రూ.40 లక్షలతో అట్టహాసంగా శంకుస్థాపన**

**మూడేళ్లు గడుస్తున్నా పనులు చేయకుండా చోద్యం**

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# వంగవీటి రంగా విగ్రహానికి ఎమ్మెల్యే వేగేశన నివాళి



బాపట్ల, మేజర్‌న్యూస్: స్వర్గీయ వంగవీటి మోహన రంగా వర్ధంతిని పురస్కరించుకుని బాపట్ల పట్టణంలో శుక్రవారం కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. భీమావారిపాలెంలో ఉన్న రంగా విగ్రహానికి బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్ పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు జనసేన నాయకులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. నివాళులర్పించిన అనంతరం ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ, విజయవాడ రాజకీయాల్లోనే కాకుండా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పేద ప్రజల ఆశాజ్యోతిగా రంగా ఎదిగారు. ఆయన పిలుపునిస్తే వేలాది మంది కదిలివచ్చేవారని, అటువంటి అచంచలమైన ప్రజాధారణ పొందిన నాయకులు అరుదుగా ఉంటారు. అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్ మాట్లాడుతూ.. రంగా స్ఫూర్తితోనే తాము సేవా పథంలో ముందుకు సాగుతున్నామని తెలిపారు. రంగా ఆశయాల బాటలో సమాజ సేవకు అంకితమవుతామని, ఆయన వారసత్వాన్ని సేవా కార్యక్రమాల రూపంలో కొనసాగిస్తామని అన్నారు.. ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, జనసేన నాయకులు తూర్పు సత్రం చైర్మన్ తులసీ కుమారి, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## కారంచేడులో ధనుర్మాస ప్రత్యేక పూజలు



కారంచేడు, మేజర్‌న్యూస్: కారంచేడు గ్రామంలోని శ్రీ ప్రయాగ మాధవ స్వామి దేవస్థానం నందు ధనుర్మాస విశేష పూజలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. 200 సంవత్సరాల నాటి అతి పురాతనమైన దేవాలయంలో ప్రతి సంవత్సరం ధనుర్మాసం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చక స్వామి వేదాంతం కిరణ్ కుమార్ తెలిపారు. నెల రోజులపాటు నిర్వహించే ధనుర్మాస ఉత్సవాలలో స్వామివారికి విశేష అలంకరణలు పూజలు అర్చనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 30వ తేదీన వైకుంఠ ఏకాదశి, (ముక్కోటి ఏకాదశి )సందర్భంగా తెల్లవారు జాము నుండి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్తర ద్వార దర్శనం ఉంటుందని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకోవాలని అన్నారు.



## ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన అల్లం

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణానికి చెందిన అల్లం గోపాల కృష్ణ కూటమి ప్రభుత్వం ప్రకటించిన పదవుల్లో బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా బాపట్ల పట్టణంలోని బాపట్ల నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ - సీవీఏపీ (పీ-4) కార్యాలయంలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా మీద ఉంచిన బాధ్యతను పార్టీ అభివృద్ధికి పాటుపడతానని సందర్భంగా తెలిపారు.



## ఘనంగా వంగవీటి రంగా వర్ధంతి

నగరం, మేజర్‌న్యూస్: విప్లవ నేత వంగవీటి మోహన రంగా 37వ వర్ధంతి వేడుకలను శుక్రవారం మండల కేంద్రమైన నగరంలో ఘనంగా నిర్వహించారు. నాగం శ్రీనివాసరావు (రంగా) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నేత చందు సాంబశివరావు, ప్రజల్లో "అందరి వాడు"గా పేరుగాంచిన మోపిదేవి శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ముందుగా మండలకేంద్రంలోని ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన వంగవీటి రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నగరం మండల అధ్యక్షులు చింతల సుబ్బారావు, నగరం గ్రామ సర్పంచి ఇంకొల్లు రామకృష్ణ, వెంకటేశ్వరరావు, వీరయ్యతో పాటు రంగా అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీగా కుమారస్వామి



భట్టిప్రోలు , మేజర్‌న్యూస్: బాపట్ల పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కటకం కుమారస్వామి ఎంపికయ్యారు.ఈ సందర్భంగా కుమారస్వామి గురువారం విలేకరులతో మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ పదవి రావడానికి కారణమైన వేమూరు నియోజకవర్గ శాసనసభ్యులు,మాజీమంత్రి నక్కా ఆనంద బాబుకు,సహకరించిన పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు తెలియజేశారు.రానున్న రోజుల్లో పార్టీ ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, ప్రభుత్వం పనితీరును ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు. కుమారస్వామిని పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించటం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.కటకం కుమారస్వామి కి మండల తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా, నాయకులు తిరువీధుల బాలాజీ, భట్టిప్రోలు సాగునీటి వినియోగదారుల సంఘం ఉపాధ్యక్షులు డొక్కు శ్రీనివాసరావు, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు యడ్ల జయశీలరావు, బీసీ నాయకులు డొక్కు శ్రీనివాసరావు,బట్టు రామకృష్ణ రావు,బట్టు సుబ్బారావు,కొసనం బాలకృష్ణ,డిసి అధ్యక్షులు యర్రంశెట్టి కర్ణ శ్రీనివాసరావు,ఉక్కడాల ఆనంద్, వంగర వీరయ్య,గాత్రం భావన్నారాయణ తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## బాల్య వివాహాలపై అవగాహన కలిగి ఉండాలి



చుండూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: బాల్యవివాహాలపై తల్లులకు అవగాహన కలిగి ఉండాలని చుండూరు సెక్టార్ సూపర్వైజర్ శకుంతల అన్నారు.శుక్రవారం యడ్లపల్లిలోని అంగన్వాడి కేంద్రం వద్ద బాల్యవివాహాల వల్ల జరిగే నష్టాలపై తల్లులకు సూపర్వైజర్ శకుంతల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగడానికి ముఖ్య కారణం నిర్లక్ష్యమని,సమాజాన్ని ఆవరించిన అభద్రతా భావం ఆడపిల్లలకు శాపంగా మారిందన్నారు. ప్రజలలో అవగాహన పెంచి భయం పోగొట్టి మహిళలకు ఆడపిల్లల భద్రతకు భరోసా ఇచ్చేలా ప్రభుత్వం చొరవ తీసుకుంటే తప్ప ఈ బాల్యవివాహాలు అడ్డుకోవడం కష్టంమన్నారు. బాల్య వివాహాల వల్ల ఆడపిల్లలు శారీరక మానసిక ఎదుగుదల దెబ్బతింటుందన్నారు. అంగన్వాడి కార్యకర్తలు మహిళలకు బాల్యవివాహాలపై అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. జి ఎం ఎస్ కె వకులాదేవి, ఆశ కార్యకర్త భార్గవి, ఏఎన్ ఎం శివలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు చెంచు లక్ష్మి, శాంతకుమారి, అనూష, నాగేంద్రమ్మ, వెంకటేశ్వ రమ్మ, హైమావతి, భ్రమరాంబ,శివ పార్వతి, అంగన్వాడి హెల్పర్ అప్సర,తల్లులు పాల్గొన్నారు.

## హెూంగార్డులకు యూనిఫారాలు పంపిణీ



మార్కాపురం, మేజర్ న్యూస్: మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మార్కాపురం ట్రాఫిక్ ఎస్ఐ, హెూంగార్డ్ సిబ్బందికి యూనిఫాం ఏర్పాటు చేయమని చెప్పేసి సంస్థను కోరగా దీనికి కమిటీ సభ్యులు చర్చించి 13 మంది హెూంగార్డులకు యూనిఫామ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం గురించి కోశాధికారి తడికమల్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ హెూంగార్డులు ట్రాఫిక్‌లో ఎండాకాలంలోనూ వర్షాకాలంలోనూ ట్రాఫిక్ నియంత్రణలో వారు చేసే సేవకు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ శుక్రవారం వారికి యూనిఫాం అందజేయడం జరిగింది తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గుంటక సుబ్బారెడ్డి, కార్యదర్శి అన్నారాము, చైర్మన్ గుంటక వనజాక్షి, చెన్నారెడ్డి, పాలెం చెంచయ్య, అనుముల ఆంజనేయులు, డాక్టర్ మహబూబ్ బాషా, గోరంట్ల చిన్న వెంకట్ రెడ్డి, ఆర్‌కెజి, బచ్చు సుబ్రహ్మణ్యం, కంచర్ల చెన్న కృష్ణ, డివిఆర్, భాగ్యలక్ష్మి తన్నీరు వెంకటరమణ, మరికొంత కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వే ప్రారంభోత్సవ ర్యాలీ



పర్చూరు, మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంతాల్లో భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన రీ సర్వే కార్యక్రమానికి శుక్రవారం పర్చూరులో ప్రారంభోత్సవ ర్యాలీ నిర్వహించి అనంతరం గ్రామ పంచాయితి కార్యలయంలో అవరణలో గ్రామసభ నిర్వహించి రైతుల అభిప్రాయాలు సెకరించారు భూముల హద్దులు స్పష్టంగా నిర్ణయించడం, రికార్డులను ఆధునీకరించడం ద్వారా రైతులకు న్యాయంజరుగుతుందని . రీ సర్వే వల్ల భూ వివాదాలు తగ్గుతాయని, బ్యాంకు రుణాలు పొందడంలో సులభతరం అవుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు. "ఏళ్ల తరబడి సరిహద్దుల విషయంలో ఇబ్బందులు ఎదుర్కొన్నాం. ఇప్పుడు స్పష్టమైన కొలతలు వస్తే రైతులకు భద్రత కలుగుతుందన్ని ," ఈ సందర్భంగా రైతులు తమ అభిప్రాయాలను వెల్లడించారు.ప్రస్తుతం పోలాలో పంటలు సాగుచేస్తున్నానరని సమయంలో రీ సర్వే వల్ల పంటలకు నష్టం జరుగుతుందని రోడ్డువిస్తరణ జరిగి రెండు సంత్సరాలు కావస్తున్న భూములు కోల్పపోయిన కోంతమంది రైతులనష్టం పరిహారం అందలేదని ఈ సందర్భంగా రైతులు అవేదన వ్యక్తం చేశారు. మొత్తంగా రీ సర్వే ప్రారంభోత్సవ ర్యాలీ గ్రామీణ ప్రాంతాల్లో కొత్త ఆశలను రేకెత్తించింది. ప్రభుత్వం ప్రకటించిన విధంగా కార్యక్రమం సమర్ధవంతంగా అమలైతే రైతుల భూ సమస్యలకు దీర్ఘకాలిక పరిష్కారం లభిస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ ర్యాలీలో ప్రజాప్రతినిధులు,తాసిల్దార్ బ్రహ్మయ్య రెవీన్యుఅధికారులు, రైతులు పాల్గొన్నారు.



## ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ మండపాల నిర్మాణానికి విరాళం

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి మండలం సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ గాలి గోపురాలు,ప్రాకార మండపాల నిర్మాణానికి ఒంగోలుకు చెందిన ఓగిరాల వెంకట ప్రసాద్ రావు జ్ఞాపకార్థం ధర్మపత్ని శ్రీదేవి, కుమారుడు కళ్యాణ చక్రవర్తి ధర్మపత్ని కామాక్షి, మనవరాలు జయవర్ధని, సాత్విక లు రూ. 1,11116 విరాళాన్ని పాలకమండలి అధ్యక్షులు చుండూరు మురళీ సుధాకర్ రావు కు అందజేశారు. దాతలకు స్వామివారి ప్రసాదము, స్వామివారి పటము ,శేష వస్త్రము, ఇచ్చి సత్కరించారు. అర్చకులు ఆచార్యులు ద్వారా ఆశీర్వచనం జరిగింది.

## తప్పిపోయిన పాపను తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు



ఇంకొల్లు, మేజర్ న్యూస్: ఇంకొల్లు హై స్కూలు సమీపంలో ఉన్న అంగన్వాడి కేంద్రం వద్ద నుండి 4 సంవత్సరాల దేవరకొండ ఊహాశ్రీ అనే పాప బయటకు వెళ్లి ఇంటికి రాలేదు. పాప ఇంటికి రాకపోవడంతో పాప తల్లి దేవరకొండ మధుమతి చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించ లేదు దీంతో ఇంకొల్లు పోలీస్ స్టేషన్‌కు వెళ్ళి సమాచారం అందించారు. ఇంకొల్లు ఎస్.ఐ. జి.సురేష్ వెంటనే తన సిబ్బందితో కలిసి గాలింపు చర్యలు చేపట్టారు. కేవలం గంట వ్యవధిలోనే తప్పిపోయిన పాపను గుర్తించి సురక్షితంగా తల్లికి అప్పగించారు. దీంతో తల్లిదండ్రులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. పోలీసులు చేసిన పనికి పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## ఓర్సు సంగళయ్య మృతికి నివాళులు

మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం మండలం దరిమడుగు గ్రామంలో ఓర్సు సంగళయ్య(82) అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందగా విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజి శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు సంగళయ్య పార్థీవదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



## పేదలకు అండ సిపిఐ జెండా

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: పేదలకు, బడుగు, బలహీన వర్గాలకు అండగా సీపీఐ జండా నిలుస్తుందని భారత కమ్యూనిస్టు పార్టీ అని సిపిఐ మండల కార్యదర్శి సుంకర అంజిరెడ్డి అన్నారు. మండలంలోని మారెళ్ళ గ్రామంలో గల కామ్రేడ్ మట్టా శరభారెడ్డి భవనంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 101 ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సిపిఐ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి సుంకర అంజిరెడ్డి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 101వ వార్షికోత్సవాలు మారెళ్ళ గ్రామంలో శుక్రవారం జరుపుకోవడం సంతోషదాయకమన్నారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నేటికీ పోరాడుతున్న పార్టీ కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి షేక్ సైదా హసన్, గ్రామ శాఖ కార్యదర్శి ఎర్రిబోయిన కోటయ్య, సుంకర సుజాత, సుంకర రామకృష్ణారెడ్డి, ఎర్రిబోయిన అన్నమయ్య పాల్గొన్నారు.

## ఊరెళితే సమాచారం ఇవ్వండి: ఎస్ఐ



దర్శి, మేజర్‌న్యూస్: ప్రజలు పండుగలకు కానీ శుభకార్యాలకు గాని ఊరెళ్ళితే తప్పనిసరిగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని దర్శి ఎస్ఐ యం.మురళీ కోరారు. తాళాలు వేసిన ఇల్లే దొంగలకు టార్గెట్ అని పండుగలకు ఊరెళితే ఇల్లు భద్రంగా చూసుకోవాలని ఆయన కోరారు. పోలీసుల ఎల్‌హెచ్‌ఎంఎస్ సర్వీస్ పూర్తిగా ఉచితంగా అందిస్తున్నామని ఆ సేవలను వినియోగించుకోవాలని ఎస్ఐ కోరారు. మీ ఇంటికి సీసీ కెమెరా అమర్చి మీరు వెళ్లి వచ్చేంతవరకు 24 గంటల నిఘా ఉంచుతామని ఎస్సై తెలిపారు. పోలీస్ నిఘా కెమెరా పెట్టించుకోవడం మరిచిపోవద్దని ప్రజలు ను ఎస్సై మురళి కోరారు. ఊరికి వెళ్లే ముందు రోజు పోలీసులను సంప్రదించాలని కోరారు 100కు కానీ 112కు లేదా 9121102266 అత్యవసర సమయాల్లో ఫోన్ చేయొచ్చని ఎస్ఐ తెలిపారు.

## రైతులకు పొలం కిట్స్ పంపిణీ

అర్ధవీడు, మేజర్‌న్యూస్: మండలంలోని కాకర్ల గ్రామంలో శుక్రవారం పొలం బడి కార్యక్రమంలో భాగంగా రైతులకు టోపీలు, సంచులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి శివ గంగ ప్రసాద్ మాట్లాడుతూ ఖరీఫ్ 2025 సంవత్సరానికి కంది పంటలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. కంది పంట సాగు చేసినటు వంటి రైతులకు టోపీలు, సంచులు ఇచ్చామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు గ్రామ వ్యవసాయాధికారి ఉమర్, రైతులు పాల్గొన్నారు.




# మొక్కుబడిగా మండల సర్వసభ్య సమావేశం

**మండల అభివృద్ధికి సహకరించాలని ఎంపిపి మూడమంచు వినతి**



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి మూడమంచు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. సమావేశానికి హాజరైన ప్రజా ప్రతినిధులు కేవలం నామమాత్రంగా సమస్యలను ప్రస్తావించడంతో మొక్కుబడిగా సమావేశం నిర్వహించారు. ఈసందరరేగా వివిధ శాఖలకు చెందిన అధికారులు శాఖాపరమైన సమాచారాన్ని సమావేశంలో వివరించారు. ఈ సందర్భంగా గోకులషెడ్లు నిర్మాణానికి సంబంధించి పంచాయతీ తీర్మానాలపై సమావేశంలో ప్రస్తావించగా కాసేపు వాడివేడి చర్చ జరిగి సద్దుమణిగింది. అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్యకేంద్రం అభివృద్ధి నిధులను వెచ్చించి వసతులు కల్పించాలని మండల పరిషత్ టిడిపి ఫ్లోర్ లీడర్ డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య,పిఏసియస్ చైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి ఎంపిపి దృషికి తీసుకురాగా వసతులు కల్పించాలని వైద్యాధికారికి ఎంపిపి సూచించారు. ఉపాధిపనుల్లో అవినీతి లేకుండా చూడాలని ఎంపిపి ఏపీఓకు తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో విద్యుత్తు మీటర్లు ఉన్నప్పటికీ కనెక్షన్లు లేనందున ఇబ్బందులు పడుతున్నట్లు సీడీపీఓ ఆశాబేగం సమావేశం ద ృషి'కి తీసుకురాగా పరిశీలిస్తామని విద్యుత్ ఏఇ తెలిపారు. సమావేశం చివరిగా ఎంపిపి మాట్లాడుతూ మండలంలోని ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేసి మండలాన్ని అన్నిరంగాల్లో అభివ ృద్ధి చేయడానికి సహకరించాలని అదేవిధంగా గ్రామాల్లో ప్రజాసమస్యల పరిష్కారానికి కృషిచేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఎంపిపి మూడమంచు వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ వి.ప్రతాప్ రెడ్డి,తహశీల్దార్ వాసుదేవరావు, వైస్ ఎంపిపి దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి, టిడిపి ఫ్లోర్ లీడర్ డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, పిఏసియస్ చైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి, సిడిపిఓ ఆశాబేగం, ఎంపిటిసిలు మన్నేపల్లి వెంకటసుబ్బమ్మ, మితికేల ప్రభావతి, యం.రాములమ్మ, పి.లలితమ్మ, బి.తిరుపతిరెడ్డి, తిరపతయ్య, తిరిపాలు, సర్పంచులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించాలి: సిఐ రామారావు




దర్శి, మేజర్‌న్యూస్: రోడ్డు ప్రమాదాల నియంత్రణే లక్ష్యంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు దర్శి సిఐ వై.రామారావు పలు సూచనలు చేశారు. పట్టణంలోని కురిచేడు రోడ్డులో పోలీసులు ప్రత్యేకంగా వాహన దారులతో మాట్లాడి రహదారిపై ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా సిఐ రామారావు, ట్రాఫిక్ ఎస్సై గౌస్ బాషా, సిబ్బంది కలసి కురిచేడు రోడ్డులో వాహన తనిఖీలు తగు సలహాలు, సూచనలు చేశారు. ఈసందర్భంగా సిఐ మాట్లాడుతూ పట్టణంలోని బైక్ షోరూం యజమానులతో మాట్లాడి తక్కువ ధరలకు 20 హెల్మెట్లు వాహనదారులకు అందచేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో సిఐతో పాటు దర్శి ఎస్సై యం.మురళీ, ట్రాఫిక్ ఎస్సై గౌస్ బాషా, ఏఎస్ఐ పవన్ కుమార్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: కలెక్టర్ & జిల్లా ఎన్నికల అధికారి ఆదేశముల మేరకు శుక్రవారం చీమకుర్తి తహాశీల్దార్ కార్యాలయంలో 107-సంతనూతల పాడు, అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని చీమకుర్తి, యస్.యన్.పాడు, మద్దిపాడు. నాగులుప్పలపాడు మండలల తహాశీల్దార్లు మరియు మునిసిపల్ కమీషనర్, చీమకుర్తి మరియు పార్టీల రాజకీయ ప్రతి నిధులతో శ్రీయుత అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి & చీమకుర్తి తహసీల్దారు ఆర్.బ్రహ్మయ్య సమావేశంను నిర్వహించారు. ఈసమావేశంలో సంతనూతలపాడు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 2002 ఓటర్ లిస్టులోని పేర్లు, ప్రస్తుతం ఉన్న 2025 ఓటర్ లిస్టుపేర్లులను ప్రతి బూత్ లెవెల్అధికారి మ్యాపింగ్ చేస్తున్నారు. ప్రస్తుతం 70%వరకు మాపింగ్ పూర్తి అయి వున్నది. మ్యాపింగ్ చేసిన వారికి యాడ్ ప్రోజినీ చేయాలి.బూత్ లెవెల్ అధికారులు (బి.ఎల్.ఓ.) ఇప్పటివరకు యాడ్ ప్రోజినీను 69% వరకు చేశారు. ప్రస్తు తం కలర్ ఓటరు జాబితాలోని పేర్లు(నేమ్), రిలేటివ్‌పేరు (నేమ్అఫ్ రెలెటివ్), మొబైల్ నెంబరు (ఓటర్ మొబైల్), రిలేషన్ టైపు (టైపుఅఫ్ రిలేషన్), హౌస్‌నెంబరు(హౌస్‌నెంబర్), డేట్అఫ్ బర్త్ (డి.ఓ.బి), తప్పులు, బ్లాకు & వైట్ (బ్లాక్&వైట్), స్మాల్ ఫొటోస్(వెరీ స్మాల్), పూర్ క్వాలిటీ ఇమ్మేజేస్ (పూర్ క్వాలిటీ ఇమేజెస్), నాన్ హ్యూమన్ ఫొటోస్ (నాన్ హ్యూమన్ ఫొటోస్) ఫోటోలు సరిగా లేని వాటిని గుర్తించమని కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం ఈరెండు పనులనుబూత్ లెవెల్ అధికారులు చేస్తున్నారని ఏఇ ఆర్ఓ సమావేశంలో తెలిపారు. చీమకుర్తి మండల తహాశీల్దార్ ఆర్.బ్రహ్మయ్య, సంత నూతలపాడు మండల తహాశీల్దార్ యస్.యల్. నారాయణరెడ్డి, మద్దిపాడు మండల తహాశీల్దార్ వి.ఆదిలక్ష్మి, నాగులుప్పలపాడు మండల తహాసీల్దారు కె.ప్రవీణ్‌కుమార్, ఎలక్షన్ ఉప తహసీల్దారు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు టీడీపీ ప్రతినిధి గొల్లపూడి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



## ఆకుపాటి చేతులమీదుగా పాఠశాలకు మైక్ బహుకరణ

పామూరు, మేజర్‌న్యూస్: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కీ.శే.వంగవీటి మోహన రంగా 37వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం రూ.30వేల విలువైన మైక్ సెటును ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ బహుకరించారు. సామాజిక న్యాయం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన వంగవీటి మోహన రంగా ఆశయాలకు విద్యే నిజమైన నివాళి అని ఆకుపాటి వెంకటేష్ పేర్కొన్నారు. ప్రభుత్వపాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడితేనే విద్యార్థుల ప్రతిభ వెలుగులోకి వస్తుందని ఆయన అన్నారు. పాఠశాలల్లో శబ్దవ్యవస్థ లేకపో వడం వల్ల కార్యక్రమాలు నిర్వహించడంలో ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో విద్యార్థులకు ఉపయోగపడే విధంగా మైక్ సెటు బహుకరణ చేపట్టినట్లు తెలిపారు. భవిష్యత్తులోనూ విద్యారంగ అభివృద్ధికి తనవంతు సహకారం కొనసాగిస్తానని ఆకుపాటి వెంకటేష్ తెలిపారు. ఈ కార్య క్రమంలో ఎంఈఓ కోటిరెడ్డి, విద్యాకమిటీ చైర్మన్ గుత్తి కొండయ్య, గాడి మహేంద్ర, గుత్తి సునీల్, శ్రీకాంత్, జశ్వంత్, తేజతో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజాదర్బార్‌కు 27 అర్జీలు నమోదు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని సంత నూతలపాడు ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్‌కుమార్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన ప్రజా దర్బార్‌కు 27 అర్జీలు వచ్చాయి. ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణ అనుమతులు, రేషన్ కార్డులు, నూతన పెన్షన్‌లకు సంబంధించి సంతనూతల పాడు, చీమకుర్తి, మద్దిపాడు, నాగులుప్పలపాడు మండలాల్లోని గ్రామాలకు చెందిన ప్రజలు తమ తమ సమస్యలపై ఎమ్మెల్యే విజయ్ కుమార్ కు స్వయంగా వివరించి తదుపరి అర్జీలను అందజేశారు. సంబంధిత అధికారులతో మాట్లాడి కొన్ని అర్జీల దారుల సమస్యలను ఎమ్మెల్యే విజయ్‌కుమార్ స్వయంగా పరిష్కరించారు. సత్వరమే మిగిలిన అర్జీదారుల సమస్యలను కూడా పరిష్కరించనున్ననట్లు ఎమ్మెల్యే విజయ్‌కుమార్ పేర్కొన్నారు.

**డాక్యుమెంట్లు పోయినవి**

ప్రకాశం జిల్లా, ఒంగోలు టౌన్, కొణిజేడు బస్టాండ్ దగ్గర, రాజపానగల్ రోడ్డు, డోరు నెం. 4-1-217 రులు నివాసం - తురకపల్లి వీరభద్రరావు గారి భార్య తురకపల్లి అంజమ్మ అను నేను ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా తేది. 21-12-2016 దిన నా భర్త గారైన తురకపల్లి వీరభద్రరావు గారు నా పేరిటకు దఖలు దస్తావేజును వ్రాయించి సంతనూతలపాడు స.రి.వారి ఆఫీసులో 1వ పుస్తకం, దస్తావేజు నెం. 2397/2016 రుగా రిజిష్టరు చేయించియుండగా నేను తే. 24-12-2025 దిన ఒంగోలు మున్సిపల్ కార్పోరేషన్ ఆఫీసు ఎదురు జిరాక్స్ షాపు నందు జిరాక్స్ తీయించుకుని బైక్‌పై వెళ్ళుచున్న సమయములో దస్తావేజు నెం. 2397/2016 రు గల దస్తావేజు జారి పడి పోయినది. కావున ఎవరికైననూ దొరికిన యెడల సెల్ నెం. 9849261269 తెలియజేయగలరు.

ఇట్లు : తురకపల్లి అంజమ్మ
డోరు నెం. 4-1-217, రాజపానగల్ రోడ్డు, ఒంగోలు టౌన్, ప్రకాశం జిల్లా, సెల్ : 9849261269

# అనారోగ్యంతో మృతి చెందిన పోలీస్ జాగిలం 'టైగర్'

**సూర్య ప్రతినిధి బాపట్ల**

పోలీసు భద్రతా విభాగంలో 2017 సంవత్సరం నుండి విశేష సేవలు అందించిన పోలీసు స్నిఫర్ జాగిలం "టైగర్" (8) అనారోగ్యంతో శుక్రవారం ఉదయం మృతి చెందింది. "టైగర్" మృతి పట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. వెదుళ్లపల్లి గ్రామంలో ఉన్న డాగ్ కెన్నెల్ భవనంలో ఉంచిన "టైగర్" పార్థివ దేహానికి జిల్లా ఎస్పీ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పోలీసు లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీస్ శాఖకు "టైగర్" జాగిలం విశేష సేవలు అందించిందన్నారు. స్నిఫర్ విభాగంలో సుమారు మూడు సంవత్సరాల పాటు ఎనలేని సేవలు అందించి, అనారోగ్యంతో మ ృతి చెందడం బాధాకరమన్నారు. "టైగర్" జాగిలాన్ని పోలీస్ కుటుంబ సభ్యులలో ఒకరిగా భావించామని తెలిపారు. "టైగర్" మ ృతి తీరని లోటని, అనారోగ్యంతో మరణించడం చాలా బాధ కలిగిస్తోందని విచారం వ్యక్తం చేశారు. "టైగర్" స్నిఫర్ జాతికి చెందిన మగ జాగిలం. మంగళగిరి ఏ.పి.ఎస్.పి. 6వ బెటాలియన్ నందు స్నిఫర్ విభాగంలో శిక్షణ పొందిందని తెలిపారు. 2017 సంవత్సరం నుండి ఉమ్మడి గుంటూరు జిల్లాలో విధులు నిర్వహించగా, 2022లో జిల్లాల విభజన అనంతరం బాపట్ల జిల్లా పోలీస్ శాఖకు కేటాయించబడిందని వివరించారు. ఏ.ఆర్. హెడ్ కానిస్టేబుల్ బాపనేశ్వర్ 2017 సంవత్సరం నుండి జాగిలానికి హ్యాండ్లర్‌గా వ్యవహరించారన్నారు. వీఐపీ, వీవీఐపీ బందోబస్తుల సమయంలో పేలుడు పదార్థాలు, పరికరాలను గుర్తించడంలో, స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం వంటి వివిధ కార్యక్రమాలలో వీఐపీ లకు గౌరవ వందనం సమర్పించడంలో, వారికి బొకేలు అందించడంలో "టైగర్" విశేష గుర్తింపు పొందింది. అందించిన సేవలకు గాను "టైగర్" జాగిలానికి రూ. 25,000/- నగదు బహుమతి అందించడం జరిగిందని తెలిపారు. నివాళులర్పించిన వారిలో ఏ.ఆర్. డిఎస్పీ పి. విజయ సారథి, అడ్మిన్ ఆర్ఐ షేక్ మౌలుద్దీన్, ఇతర పోలీస్ అధికారులు, డాగ్ హ్యాండ్లర్లు ఉన్నారు.








## విద్యార్థులకు శక్తి బృందం అవగాహన

చినగంజాం, మేజర్‌న్యూస్ : బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, చీరాల డీఎస్పీ మోయిన్ సూచనలతో శుక్రవారం చిన్నగంజాం మండలంలోని అమీన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో విద్యార్థుల కు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చినగంజాం ఎస్ఐ రమేష్ ఆధ్వర్యంలో చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. శక్తి బ ృందం ఎస్ఐ ఏ.హరి బాబు శక్తి యాప్ ఉపయోగాలు, గుడ్ టచ్--బ్యాడ్ టచ్, సైబర్ నేరాలపై అప్రమత్తత, 100, 112 హెల్ప్‌లైన్‌లపై వివరించారు. డ్రగ్స్, గంజాయి దుష్పరిణామాలు తెలియజేస్తూ సమాచారం ఉంటే 1972కు తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో పిసి కే.సుబ్బారావు, స్కూల్ హెచ్‌ఎం యూసఫ్ ఖాన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## వంగవీటి రంగా 37వ వర్ధంతి

వేటపాలెం, మేజర్‌న్యూస్ : బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ వంగవీటి మోహన్ రంగా 37వ వర్ధంతి సందర్భంగా వేటపాలెం మండలం దేశాయిపేట పంచాయతీ పరిధిలోని సాయిబాబా రోడ్ వద్ద ఉన్న రంగా విగ్రహానికి జనసేన నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి రంగా సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన యువనాయకులు నూతక్కి రాకేష్, భూపతి మనోజ్‌కుమార్, గంటా సూర్యతేజ, తోట అశోక్ చక్రవర్తి, సల్లూరి రత్నబాబు, కటకం గోపి, రాధా రంగా మిత్రమండలి ప్రతినిధి గోకుల కిరణ్, రంగా అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దేశాయిపేట పంచాయతీ పరిధిలో...



వేటపాలెం, మేజర్‌న్యూస్: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ వంగవీటి మోహన్ రంగా 37వ వర్ధంతి సందర్భంగా వేటపాలెం మండలం దేశాయిపేట పంచాయతీ పరిధిలోని సాయిబాబా రోడ్ వద్ద ఉన్న రంగా విగ్రహానికి జనసేన నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన యువనాయకులు నూతక్కి రాకేష్, భూపతి మనోజ్‌కుమార్, గంటా సూర్యతేజ, తోట అశోక్ చక్రవర్తి, సల్లూరి రత్నబాబు, కటకం గోపి, రాధా రంగా మిత్రమండలి ప్రతినిధి గోకుల కిరణ్, రంగా అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కొత్తపేట, తోటవారిపాలెం గ్రామాల్లో...



వేటపాలెం మేజర్ న్యూస్ :వేటపాలెం మండలంలోని కొత్తపేట, తోటవారిపాలెం గ్రామాల్లో పేద, బడుగు వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ వంగవీటి మోహన్ రంగా 37వ వర్ధంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో నాయకులు మాట్లాడుతూ, కులమతాలకు అతీతంగా ప్రజా సంక్షేమం కోసం రంగా చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. ఆయన పోరాట పటిమ, ప్రజల పట్ల చూపిన అంకితభావం నేటి తరానికి ఆదర్శమని కొనియాడారు. కార్యక్రమంలో భాగంగా పేదలకు పండ్ల పంపిణీ చేపట్టారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆమంచి స్వాములు, నామన శ్రీమన్నారాయణ ,జనసేన పార్టీ వేటపాలెం మండల అధ్యక్షులు ఉగ్గిరాల మార్కండేయులు, ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యదర్శి గూడూరు శివరాం ప్రసాద్, తన్నీరు ప్రసాద్ తదితరులు పాల్గొని రంగా గారికి ఘన నివాళులు అర్పించారు.

## కోనఫలెంలో వంగవీటి రంగా వర్ధంతి



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ప్రజా సమస్యల పోరాటానికై తన ప్రాణాలు సైతం అర్పించిన నేత వంగవీటి మోహన రంగా అని కూచినపూడి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘ చైర్మన్ దాసరి వెంకటేశ్వర్లు (డివిఆర్) అన్నారు. వంగవీటి రంగా 37వ వర్ధంతి వేడుకలు మండలంలోని కోనఫలెంలో కూటమి నాయకులు, అభిమానుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డి వి ఆర్ పాల్గొని ముందుగా గ్రామంలో ఉన్న రంగా విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెజవాడ పులిబిడ్డ కాపు జాతి ముద్దుబిడ్డ, కుల మత ప్రాంతాలకు అతీతంగా లక్షలాదిమంది అభిమానాన్ని చూరగొన్న నాయకుడు అని కొనియాడారు. ఈ సందరరేగా గ్రామ పెద్దలు డివిఆర్ ను దృశ్యాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు అడుసుమల్లివెంకటేశ్వరరావు,( సోములు), అడుసుమల్లి బాబురావు, అడుసుమిల్లి సత్యనారాయణ, కోనపు రెడ్డి, జగదీష్, కూటమి నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## బాక్స్ లంగడి పోటీలకు హై-వెండ్ విద్యార్థులు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం లోని హైవెండ్ హైస్కూల్ విద్యార్థులు ఈ నెల 21, 22 తేదీలలో జరిగిన రాష్ట్రస్థాయి ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టు తరుపున బాక్స్ లంగడి పోటీల్లో పాల్గొని హై-వెండ్ విద్యార్థులు విశేష ప్రతిభను కనబరచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని డైరెక్టర్ పెద్దమల్లు చాందిని తెలిపారు. దీనిలో భాగంగా హైవెండ్ విద్యారులు పి సాయి హర్ష వర్ధన్, ఎస్ చరణ్ కుమార్ రెడ్డి, కె అభినవ్ రెడ్డి, చుండూరు శర్వాణి, పి మంజూర్ ఖాన్, పి వెంకట సాయి, షేక్ అఉఫిది, ఏ చంద్రశేఖర్ రెడ్డి, ఎమ్ నితీష్ లు ఎంపికయ్యారు వీరు వచ్చే నెల 16, 17, 18 తేదీలలో జరిగే జాతీయ స్థాయి బాక్స్ లంగడి పోటీలలో మహారాష్ట్రలోని షిరిడిలో జరిగే పోటీలలో పాల్గొననున్నారు వీరిని వ్యాయామ ఉపాధ్యాయులు వీర శేఖర్ ను పాఠశాల ప్రాంగణం లో శుక్రవారం హైవెండ్ స్కూల్ చైర్మన్ పెద్దమల్లు, ఉదయచంద్రరావు మేనేజింగ్ డైరెక్టర్ బొడ్డు. సాయి మహేంద్ర బాబు డైరెక్టర్స్ చాందిని,వెంకట జ్యోతి మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

## నిరుపేద కుటుంబానికి సాయం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలం పెదగోళ్లపాలెంలోని నిరుపేద కుటుంబంకు ఫౌండేషన్ ప్రెసిడెంట్ పఠాన్ అహ్మద్ బాష 10 కేజీల బియ్యం అందజేశారు. ఈ సందరరేగా పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం ,నిత్యావసర సరు కులు ,దుప్పట్లు ,అనారోగ్యంగా ఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం జరుగుతు ందన్నారు. దాతలు,సభ్యుల సహకారంతో క్రమం తప్పకుండా ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హైదరా ఓబాద్ సుభాని, పమిడి రవి,షేక్ ఇబ్రహీం, షేక్ బహదూర్ బాష , తదితరులు పాల్గొన్నారు.



## తాగునీటి పైపులైనుకు మరమ్మతులు

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని ఉప్పరపాలెం రైల్వే గేటు క్యాబిన్ ప్రాంగణం లో ఉన్న త్రాగు నీటి పైపు లైను లీకేజి మరమ్మత్తు పనులను శుక్రవారం మునిసిపల్ కమీషనర్ .జి.రఘునాధ రెడ్డి ఇంజనీరింగ్ విభాగ అధికారులతో కలిసి స్వయంగా పరిశీలించారు. లీకేజీ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి సరఫరాకు అంతరాయం లేకుండా చేయాలని సిబ్బందిని ఆదేశించారు. వారి వెంట మునిసిపల్ ఇంజనీర్ యస్.యస్.అర్.కృష్ణా రెడ్డి గారు,అసిస్టెంట్ ఇంజనీర్ చల్లా శ్రీనివాస రావు ఉన్నారు.



## భార్గవ్‌ను పరామర్శించిన తాండ్ర

కర్లపాలెం, మేజర్ న్యూస్.కర్లపాలెం మండలం గణపవరం గ్రామానికి చెందిన హై కోర్టు న్యాయవాది తిమ్మరాజు భార్గవ్ తల్లిగారైన కామేశ్వరి పార్థివ దేహానికి నల్లమోతువారిపాలెం ఎంపీటీసీ సభ్యులు , ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు పూలమాలలు వేసి సంఘీభావం తెలిపారు. తిమ్మరాజు భార్గవ్ ను పరామర్శిం చారు. సంఘీభావం తెలిపిన వారిలో వారి వెంట బాపట్ల ప్రముఖులు సుంకర శేషగిరి రావు, రుక్మధరరావు తదితరులు ఉన్నారు.

## అఖండ-2 ఉచిత సినిమా ప్రదర్శన

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు శ్రీపార్వతీ టాకీస్ నందు నందమూరి బాలకృష్ణ నటించిన అఖండ-2 తాండవం సినిమా ఆర్యవైశ్య సోదర.. సోదరీమణులకు ఉచిత సినిమా ప్రదర్శన శ్రీ పార్వతి టాకీస్‌లో శనివారం నాలుగు షోలను ఉచితంగా ప్రదర్శింపబడునని గ్రామ ఆర్యవైశ్య ప్రతినిధులు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ అవ టకాశం శనివారం ఒక్క రోజు మాత్రమేనని,ఈ ప్రత్యే క ప్రదర్శన కేవలం ఆర్యవైశ్యులకు మాత్రమేనన్నారు. ఈ అవకాశం అందరూ సద్వినియోగం చేసుకోవలన్నారు. సినిమా ప్రదర్శన వేళలు:ఉదయంషో గం 11.30 లకు, మ్యాట్నీ షో గం 2.30లకు,రాత్రి ఫస్ట్‌షో గం 6.30 లకు,సెకండ్ షో గం 9.30 లకు ప్రదర్శించబడతాన్నారు.

# కెజిబివి సందర్శించిన అధికారులు



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలకేంద్రమైన సిఎస్ పురంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంను శుక్రవారం మండల స్పెషలాఫీసర్ కె.శ్రీనివాసరెడ్డి, ఎంపీడీఓ వి.ప్రతాప్ రెడ్డి సందర్శించారు. ఈసందర్భంగా రికార్డులను తనిఖీచేసి అనంతరం స్టాక్ పాయింట్, పరిసరాలను పరిశీలించారు. ఈ సందరర్భంగా కెజిబివి విద్యార్థినుల నమోదు హాజరు శాతం విద్యాబోధన తదితర అంశాలపై ప్రిన్సిపాల్ రేష్మను అధికారులు అడిగి తెలుసుకుని విద్యార్థినులకు ఇబ్బందులు లేకుండా బాధ్యతగా ఉండి నాణ్యమైన ఆహారాన్ని అందించాలని అదేవిధంగా ఉత్తమ ఫలితాలు సాధించేలా విద్యా బోధన చేయాలని విద్యార్థినుల సంరక్షణకు ప్రత్యేక దృష్టి పెట్టాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు శ్రీనివాసరెడ్డి, ప్రతాప్ రెడ్డి, ప్రిన్సిపాల్ షేక్ రేష్మ, సిబ్బంది ఉన్నారు.

# మంత్రి స్వామి చొరవకు కృతజ్ఞతలు

## పొందూరులో పేద కుటుంబానికి రూ.3 లక్షలు సిఎంఆర్ఎఫ్ ఎల్వోసి మంజూరు



ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర మంత్రి డా. డోల శ్రీబాలవీరాంజనేయస్వామి ప్రత్యేక చొరవకు పొందూరు గ్రామ టిడిపి నాయకులు, బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న పొందూరు గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన చిరంజీవి కుమారుడు వైద్య ఖర్చుల నిమిత్తం రూ 3 లక్షల సిఎంఆర్ఎఫ్ ఎల్వోసి మంజూరు చేయించారు. పొందూరు గ్రామ పార్టీ అధ్యక్షులు ఆనంద్, కృష్ణలతో పాటు నాయకులు విజ్ఞప్తి మేరకు 24గంటల లోపే సిఎంఆర్ఎఫ్ ఎల్వోసి మంజూరు చేసేలా వేగవంత చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రితో పాటు కార్యాలయ సిబ్బందికి పొందూరు గ్రామ పార్టీ నేతలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# పేదలకు అండ సిపిఐ జెండా: ఎంఎల్ నారాయణ




## ఘనంగా జిల్లావ్యాప్తంగా ముగిసిన సిపిఐ శతవార్షికోత్సవాలు

## పలు ప్రాంతాలలో సిపిఐ వందేళ్ల పైలాన్ ఆవిష్కరణ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : సిపిఐ 100 సంవత్సరాల ముగింపు వేడుకలు జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పలు ప్రాంతాలలో సిపిఐ 100 సంవత్సరాల పైలాన్‌ను ఆవిష్కరించారు. ఎర్రజెండాలు ఎగుర వేశారు. ఒంగోలులో సిపిఐ 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాలను పురస్కరించుకొని భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యాలయంలో సిపిఐ సీనియర్ నాయకులు కారుమూడి నాగేశ్వరరావు జెండా ఆవిష్కరించారు. అలాగే నెల్లూరు బస్టాండ్ సెంటర్లో సిపిఐ 100 సంవత్సరాల పైలాన్ ను సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ ఆవిష్కరించి జెండా ఎగరవేశారు. అలాగే అద్దంకి బస్టాండ్ సెంటర్లోని ముఠా వర్కర్స్ యూనియన్ కార్యాలయం వద్ద పుట్టపర్తి సీనియర్ రాష్ట్ర నాయకులు కందుకూరి సుభాన్ నాయుడు జెండాను ఇగురు వేశారు. అలాగే ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర చీఫ్ వైస్ ప్రెసిడెంట్ కె నాగేశ్వరరావు జెండాను ఆవిష్కరించారు. అలాగే దత్తాత్రేయ కాలనీలో పార్టీ నాయకులు లక్ష్మయ్య సిపిఐ జెండాను ఎగరవేశారు. ఈ సందరరేగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ సిపిఐజి 100 సంవత్సరాల, పోరాటాల, త్యాగాల, విజయాల చరిత్ర అన్నారు. స్వతంత్ర ఉద్యమంలో స్వాతంత్రం కోసం కీలక పాత్ర పోషించింది సిపిఐ అన్నారు. స్వతంత్ర అనంతరం స్వతంత్ర ఫలాలు అందరికీ దక్కాలని పేదల పక్షాన అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ వెంకట్రావు మాట్లాడుతూ స్వతంత్ర పోరాటంతో ఎటువంటి సంబంధం లేని బిజెపి నేడు దేశంలో పాలన సాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసులు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు నల్లూరి మురళి, ముత్తన అంజయ్య, ఉప్పుటూరి ప్రకాష్ రావు, జి పిచ్చియ్య, కైలా అజయ్, మధు,, రమేష్, ముఠా కార్మిక సంఘం నాయకులు సిహెచ్ వెంకటేశ్వర్లు, వెంకట్రావు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# కావాలనే కేసులు పెడుతున్నారు

## ఒంగోలు ఇసుక డిపో వద్ద ట్రాక్టర్ యజమానులు ఆందోళన



ఒంగోలు, మేజర్‌న్యూస్: కావాలనే తమపై కేసులు పెడుతున్నారని ట్రాక్టర్ల యజమానులు ఒంగోలు ఇసుక డిపో వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సంఘ నేతలు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉచిత ఇసుక విధానం అమలువుతున్నప్పటికీ ఒంగోలులో అందుకు విరుద్ధంగా అధికారులు నడుచుకుంటున్నారని ఆరోపించారు. ఒంగోలులో ఇసుక డిపో వద్దకు వెళ్లి తమకు న్యాయం చేయాలని నినాదాలు చేశారు. జరుగుమల్లి నుండి ఇసుకను తీసుకువచ్చి ఇక్కడ విక్రయాలు కొనసాగిస్తున్న యార్డ్ వారిని పట్టించుకోకుండా తమనే టార్గెట్ చేస్తూ డిపో సిబ్బంది అదే పనిగా పోలీసులకు సమాచారం అందిస్తూ కేసులు బనాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలని, రాష్ట్రంలో ఉచిత ఇసుక విధానం ఉందా...? లేదా...? అన్న విషయాన్ని ప్రభుత్వం సైతం స్పష్టం చేయాలని శ్రీ వారాహి ట్రాక్టర్స్ ఓనర్స్ అసోసియేషన్ కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో ప్రెసిడెంట్ డి. సురేష్ బాబు, వైస్ ప్రెసిడెంట్ సిహెచ్ రాజేష్ కుమార్, సెక్రటరీ పి. వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరీ ఉప్పు రవితేజ, భూపతి శ్రీనివాసులు, పి. ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# పట్టుదలకు పేదరికం అడ్డుకాదు

## నిరూపించిన స్వీపర్ కుమార్తె అండగా నిలిచిన ఆర్టీసీ సిబ్బంది, దాతలు




పొదిలి, మేజర్‌న్యూస్: పొదిలి పట్టణానికి చెందిన ఒక సామాన్య కార్మికురాలి బిడ్డ అసాధారణ ప్రతిభను చాటింది. స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో స్వీపర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న చెన్నమ్మ కుమార్తె, కోవెలకుంట్ల అపర్ణ బెంగళూరులో ప్రతిష్టాత్మకమైన చార్టర్డ్ అకౌంటెన్సీ చదవడానికి ఫ్రీ సీటు సాధించి అందరినీ గర్వపడేలా చేసింది. పేదరికం కారణంగా ఉన్నత చదువులకు దూరం కాకూడదనే ఉద్దేశంతో, ఆర్టీసీ డీఎం శంకర రావు అపర్ణ దీనస్థితిని గుర్తించి దాతలను కోరారు. ఆయన పిలుపు మేరకు స్పందించిన ఆర్టీసీ ఉద్యోగులు, పలు స్వచ్ఛంద సంస్థలు ఆర్థిక సహాయం అందించడానికి ముందుకు వచ్చారు. ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు ముల్లా షరీఫా,టీఐలు సుబ్బయ్య, రమేష్, ఇతర ఆర్టీసీ సిబ్బందితో పాటు మాన వతా స్వచ్ఛంద సేవాసంస్థ సభ్యులు కళ్ళం సుబ్బారెడ్డి, జి. శ్రీను, మువ్వల పార్థసారథి, భవాని శ్రీను, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంసా, రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్‌లు అపర్ణ భవిష్యత్తు కోసం చేయూతనిచ్చారు. ఈ విజయం పొదిలి ప్రాంతంలోని ఎందరో పేద విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తోంది.

# ఘనంగా వంగవీటి రంగా వర్ధంతి



పొదిలి, మేజర్‌న్యూస్: పేదల పెన్నిధి, జననేత వంగవీటి మోహన్ రంగా 37వ వర్ధంతి వేడుకలు పట్టణంలో శుక్రవారం అత్యంత ఘనంగా జరిగాయి. ఆయన అభిమానులు, స్థానిక నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి వంగవీటి రంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ వంగవీటి రంగా కేవలం ఒక కులానికో, వర్గానికో పరిమితమైన నాయకుడు కాదని, సమాజంలోని అణగారిన వర్గాల గొంతుకగా నిలిచారని కొనియాడారు. పేదల సంక్షేమం కోసం ఆయన చేసిన పోరాటాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. రంగా ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని, ప్రతి ఒక్కరూ ఆయన చూపిన బాటలో నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వెలుగోలు కాశి, బండి సురేష్, మలిశెట్టి సందీప్, దాసరి మల్లి, ఐల వెంకటరామయ్య, శివ ప్రసాద్, రాజేష్, పిచ్చయ్య, రంగా అభిమానులు పాల్గొన్నారు.




# ఘనంగా నాయబ్ జన్మదిన వేడుకలు

సిఎస్ పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కదిరిబాబురావు విద్యాసంస్థల అకౌంటెంట్ షేక్ నాయబ్‌రసూల్ జన్మదిన వేడుకలను శుక్రవారం విద్యాసంస్థల సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సహచర మిత్రుల హర్షధ్వానాల మధ్య కేక్ కటింగ్ చేసి ఒకరికొకరు పంచుకున్నారు. ఈసందర్భంగా అభిమానులు నాయబ్ రసూల్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెబిఆర్ విద్యాసంస్థల సిబ్బంది పాల్గొన్నారు.


# మున్సిపల్ కౌన్సిల్ చైర్మన్‌గా బాలమురళీకృష్ణ బాధ్యతలు స్వీకరణ

మార్కాపురం, మేజర్‌న్యూస్ఫ మార్కాపురం మునిసిపల్ చైర్మన్‌గా తిరిగి బాధ్యతలు చేపట్టిన చిర్లంచెర్ల బాల మురళికృష్ణ ఈ కార్యక్రమంలో వైసిపి మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మొహిద్దిన్, ఎస్ఇసి కౌన్సిల్ మెంబర్ ఉడుముల కోటిరెడ్డి, పి.వెంకట్ రెడ్డి, మార్కాపురం టౌన్ సోషల్ మీడియా అధ్యక్షులు షేక్ మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు



సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# కమ్యూనిటీ హాల్‌కు స్థలం కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతి



చీమకుర్తి, మేజరన్యూస్: పట్టణంలో విశ్వ బ్రాహ్మణుల కమ్యూనిటీకు స్థలము, భవన నిర్మాణానికి ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయించాలని కోరుతూ చీమకుర్తి విశ్వబ్రాహ్మణుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్ కుమార్‌కు, మున్సిపల్ కమిషనర్ వై రామకృష్ణకు వినతి పత్రాలు అందజేశారు. చీమకుర్తి మండలం లోని 24 గ్రామాలలో సుమారు 120కి పైగా విశ్వబ్రాహ్మణ కుటుంబాలు ఉన్నా యని, చేతివృత్తులు, గ్రానైట్ అనుబంధ పరిశ్రమలలో గత కొన్ని సంవత్సరాల నుండి జీవనం కొనసాగిస్తున్నారని, సామాజిక సమావేశాలు, విద్యాపరమైన కార్యక్రమాలు తదితర కార్య క్రమాలు నిర్వహించుకునేందుకు సరైన సదుపా యాలు లేవని, అందువల్ల పలు కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి చీమకుర్తి పట్టణంలో కమ్యూనిటీ హాల్ అవసరం ఉన్నదని, కావున కమ్యూనిటీ హాల్‌కు స్థలాన్ని, బాగుందని నిర్మాణానికి ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలలో చీమకుర్తి మండల విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపయోగంగా మున్సిపల్ పార్కు స్థలం





**మొదటి పేజీ తరువాయి** రాజీవ్‌నగర్ ఎక్స్‌టెన్షన్ ప్రాంతాన్ని ఆనుకొని సుమారు 4 ఎకరాల్లో మున్సిపల్ అప్రూవల్ లేఅవుట్ ఉంది. ఇది ప్రయివేటు వ్యక్తుల స్థలం. నిబంధనల ప్రకారం కార్పొరేషన్‌కు వదలాల్సిన రిజర్వుడ్ స్థలాన్ని వదిలి వారి స్థలం వరకు అభివృద్ధి చేసుకున్నారు. దీని రక్షణ కోసం రూ.40 లక్షలతో ప్రహరీ ఏర్పాటు చేయాలని నిర్ణయించి టెండర్లు పిలిచారు. అప్పటి ఎమ్మెల్యే శంకుస్థాపన చేసిన తరువాత పనులు చేయకుండా వదిలేశారు. ఇంతటి విశాలమైన సుమారు 4 ఎకరాల అప్రువల్ లే అవుట్‌లో అస్సలు మున్సిపాలిటికి కేటాయించిన ఓపెన్ రిజర్వుడ్ స్థలం(పార్కు స్థలం) ఎక్కడుందో అర్థంకాని పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఈక్రమంలో గద్దలగుంట, రాజీవ్‌నగర్ ఎక్స్‌టెన్షన్ ప్రాంతాల్లో మున్సిపల్ పార్కు ఎక్కడా లేదు. ఈ ప్రాంతాల ప్రజలు సాయంత్రం ఎక్కడైనా కాసేపు సేదతీరాలంటే మామిడిపాలెం సమ్మర్ స్టోరేజీ ట్యాంకే దిక్కు. ఇక్కడ ఎలాంటి ఆట వస్తువులు, గ్రీనరీ ఏర్పాటు లేదు. దీంతో గద్దలగుంట ఎన్స్‌టెన్షన్ ప్రాంతంలో ఉన్న సుమారు 200 గదుల ఓపెన్ రిజర్వుడ్ స్థలంలో పార్కు ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఆప్రాంత ప్రజలు కోరుతున్నారు.

**పొంచి ఉన్న అక్రమార్కుల ముప్పు**

గద్దలగుంట ఎక్స్‌టెన్షన్, రాజీవనగర్ ఎక్స్‌టెన్షన్ ప్రాంతాల్లో స్థలాల ధరలు విపరీతంగా పెరిగాయి. సామాన్యులు కొనుగోలు చేసే పరిస్థితి లేదు. ఈక్రమంలో వివాదాలు కూడా అనేకం ఉన్నాయి. ఇలాంటి పరిస్థితులలో అక్కడ కోట్ల రూపాయల విలువైన రిజర్వుడ్ పార్కు స్థలాన్ని కాపాడాల్సిన బాధ్యత నగరపాలకసంస్థ అధికారులపై ఉంది. రాజీవ్‌నగర్ ఎక్స్‌టెన్షన్ ప్రాంతాలలో ఉన్న రిజిస్ట్రేషన్ భూముల్లోనే నిత్యం స్థల వివాదాలు వెలుగుచూస్తున్న నేపథ్యంలో కార్పొరేషన్ ఓపెన్ రిజర్వేడ్ స్థలం మీద కూడా కొంతమంది అక్రమార్కుల కన్ను ఉన్నట్లు విశ్వసనీయవర్గాల సమాచారం. కార్పొరేషన్‌కు చెందిన ఎంతో విలువైన సుమారు 200 గదుల ఈ స్థలం అన్యాక్రాంతం కాకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.



## సీఐటీయూ అఖిలభారత మహాసభలు జయప్రదం చేయండి

చీమకుర్తి,మేజర్‌న్యూస్: సిఐటియు అఖిలభారత 18వ మహాసభలు ఈనెల 31 నుండి జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరుగుతున్నాయి ఈ సందర్భంగా జనవరి 4వ తేదీన బహిరంగ సభ లో ఎక్కువ సంఖ్యలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి గంటనపల్లి శ్రీనివాసులు కోరారు. ఈ సందర్భంగా ప్రచార జాతర చీమకుర్తి వచ్చిన సందర్భంగా కార్మికులను ఉద్దేశించి గంటనపల్లి శ్రీనివాసరావు మాట్లాడారు. స్వాతంత్రం అనంతరం కార్మిక వర్గం ఎన్నడూ లేనంత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంది కార్మికహక్కులను ఉద్యమాలను అణచి వేస్తుంది. ధరలు ఆకాశాన్ని తాకుతూ జీతాలు పాతాళంలో ఉన్నాయి. ఒక వైపు అదాని అంబానీ కార్పొరేట్ల ఆస్తులు 100 రెట్లు పెరుగుతున్నాయి. ఈ సందర్భంగా జరుగుతున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమాలో సిఐటియు జిల్లా నాయకులు పల్లాపల్లి ఆంజనేయులు, మండల కన్వీనర్ పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమాలను అణచి వేస్తున్న పాలకులు

### సీఐటీయు జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు




సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ప్రజా ఉద్యమాలను పాలకులు అణచి వేస్తున్నారని సీఐటీయు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసరావు అన్నారు. సిఐటియు అఖిలభారత మహాసభల ప్రచార జాతా శుక్రవారం సంతనూతలపాడుకు చేరింది. ఈ జాతా నుద్దేశించి సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసరావు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బంకా సుబ్బారావు, జిల్లా కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు మాట్లాడారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ స్వాతంత్రానంతరం కార్మిక వర్గం ఎన్నడూ లేనంతగా తీవ్రమైన కష్టాలను నేడు ఎదుర్కొంటున్నదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా కార్పొరేట్లకు కొమ్ముకాసి కార్మిక ఉద్యమాలను అణచి వేస్తున్నాయన్నారు. సిఐటియు జాతీయ మహాసభలకు ఆంధ్రప్రదేశ్ వేదిక కావడం రాష్ట్ర కార్మిక వర్గానికి గర్వకారణమని అన్నారు. అఖిల భారత సిఐటియు మహాసభల్లో కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా ,ప్రత్యామ్నాయ విధానాలను రూపొందించబోతున్నదని, కార్మిక వర్గ అనుకూల విధానాలను అమలు చేయడానికి పాలకవర్గంపై ఒత్తిడి పెంచేందుకు సమర శంఖారావం పూరించనున్నదని అన్నారు.ఐదు రోజులు జరిగే అఖిల భారత మహాసభల్లో చర్చించిన విషయాలను 2024 జనవరి 4న బహిరంగ సభ ద్వారా దేశవ్యాప్త కార్మిక వర్గానికి పిలుపు ఇవ్వనుందని తెలిపారు. రాబోయే కాలంలో కార్మిక–కర్షక ఐక్యతతో కేంద్రరాష్ట్ర ప్రభుత్వ విధానాలను తిప్పి కొట్టడమే అఖిలభారత మహాసభల ప్రధాన లక్ష్యమని మహాసభలకు అందరూ తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ మహాసభలలో అఖిలభారత అధ్యక్షులు హేమలత, రాష్ట్ర అధ్యక్షులు ఏవి నాగేశ్వరావు తదితరులు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్.ఆదినారాయణ, పలతోటి శ్రీమన్నారాయణ, దారా శీను, సుబ్బారావు, వాసు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పలపాడులో క్రీస్తుసువార్త మహాసభలు

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో శనివారం నుండి మూడురోజులపాటు క్రీస్తుసువార్త మహాసభలు డాక్టర్ వై.జయరావు అధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు మహాసభల నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 27, 28, 29 తేదీలు శని, ఆది, సోమవారాల్లో క్రీస్తుసువార్త మహాసభలు అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు సువార్త మహాసభలకు ముఖ్యవాక్యోపదేశకులుగా బిఓయుఐ డైరెక్టర్ కె.ఉపేంద్ర,ప్రకాశంజిల్లా ఏఐటిసిసి ప్రెసిడెంట్ వి.లూకా వస్తున్నట్లు మండలంలోని క్రైస్తవసోదరులు అవకాశాలు ఉపయోగించుకుని క్రీస్తుసువార్త మహాసభలు విజయవంతం చేయాలని నిర్వాహకులు తెలిపారు.

# వైసిపిని వీడి.. జనసేనలో ఊగిసలాట!

**మొదటి పేజీ తరువాయి** సెట్‌అయిపోలేదట. పార్టీ నుంచి వెళ్లిపోయినందుకు అటు వైసీపీ నేతలు అప్పుడప్పుడు ఆయనపై దుమ్మెత్తిపోస్తున్నారు. ఇటు కూటమి పార్టీల లీడర్లు కూడా.. బాలినేని వైసీపీ కోవర్టు అంటూ టార్గెట్ చేస్తున్నారు. ఈ క్రమంలో జిల్లాలో బాలినేనికి పరిస్థితులు అనుకూలంగా కనిపించడం లేదట. లోకల్ టీడీపీ లీడర్లు బాలినేనికి వ్యతిరేక గళం వినిపిస్తూనే ఉన్నారు. ఇక జనసేన నాయకులు బాలినేనిని దగ్గరకు రానివ్వడం లేదు. ఇవన్నీ గమనించిన పవన్ కల్యాణ్ బాలినేనిపై సాఫ్ట్ కార్నర్ చూపిస్తున్నారట. బాలినేనికి రెండు వైపులా ఇబ్బందులు ఉన్నాయని పవన్ ఓపెన్ స్టేట్‌మెంట్ ఇవ్వడం ఆసక్తికరంగా మారింది. దీంతో అధినేత మనసులో చోటు సంపాదించుకున్న బాలినేనికి త్వరలోనే ఏదో ఒక పదవి ఖాయమంటూ ప్రచారం జరుగుతోంది.

**ఆ టైంలో ఈక్వేషన్స్ కుదరలేదు!**

బాలినేనిని పార్టీలోకి తీసుకున్నప్పుడే ఆయనకు ఎమ్మెల్సీ పోస్ట్ ఇస్తారని పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. ఆ టైంలో ఈక్వేషన్స్ కుదరలేదంటున్నారు. నాగబాబును మండలికి పంపడంతో జనసేనకు అవకాశం లేకుండా పోయింది సమాచారం. ఆ తర్వాత వైసీపీ ఎమ్మెల్సీగా రాజీనామా చేసి జనసేనలో చేరిన జయమంగళ వెంకటరమణ స్థానాన్ని బాలినేనికి ఇచ్చే అవకాశం ఉందనేది సమాచారం. కానీ, ఆబెర్త్ విషయంలో కూడా చిక్కు వచ్చి పడింది. జయమంగళ వెంకటరమణ రాజీనామాను మండలి ఛైర్మన్ ఆమోదించకుండా చాలా కాలంగా పెండింగ్‌లో పెట్టారు. ఈ అంశం ఇప్పుడు కోర్టు పరిధిలోకి వెళ్లింది. జయమంగళ రిసిగ్నేషన్ యాక్సెప్ట్ అయితే ఎమ్మెల్సీ స్థానం బాలినేనికే ఇస్తారా అనే సందేహాలు కూడా వ్యక్తమవుతున్నాయి. అయితే మండలి ఛైర్మన్ ఎప్పుడు డెసిషన్ తీసుకుంటారోనని బాలినేని ఎదురుచూడక తప్పట్లేదు. దీంతో మొత్తానికి బాలినేనికి టైమ్ బాలేదన్న చర్చ జరుగుతోంది. అధికార పార్టీలో ఉన్నానన్న ఫీల్ లేకుండా పోయిందంటున్నారు. వైసీపీలో ఎలా అయితే ఇబ్బంది పడ్డారో జనసేనలో కూడా అంతకు మించి ఇబ్బందులు పడుతున్నారట బాలినేని. అయితే జనసేన అధినేత పవన్ సాఫ్ట్ కార్నర్‌తో ఉండటం బాలినేనికి కలిసొచ్చే అంశమంటున్నారు. బాలినేనికి కోరుకున్న పదవి దక్కేదెప్పుడో చూడాలి మరి.

# ఒంగోలు ఆర్టీసి బస్టాండ్, రైల్వే స్టేషన్‌ల్లో డాగ్, బాంబ్ స్క్వాడ్ తనిఖీలు




ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లా పోలీసులు ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా ఒంగోలు పోలీసులు ముందస్తు భద్రతా చర్యల్లో ఒంగోలు ఆర్టీసి బస్టాండ్, రైల్వే స్టేషన్, పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో డాగ్ స్క్వాడ్, బాంబు స్క్వాడ్‌తో పాటు పోలీసులు పాల్గొన్నారు. క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో అనుమానాస్పద వస్తువులు, అపరిచిత లగేజీలున గుర్తించేందుకు బస్టాండ్ ఆవరణ, పరిసర ప్రాంతాలను తనిఖీ చేశారు. అనుమానం కల్గిన ప్రయాణీకులకు బ్యాగులను ప్రత్యేకంగా తెరిపించి చెక్ చేశారు. అనుమానస్పద పార్సిళ్ళు కనిపించిన వెంటనే లేదా గుర్తించిన వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. పోలీసులకు ప్రజలు సహకరించాలని, ఎక్కడైనా అనుమానస్పద వ్యక్తులు లేదా వస్తువులు గమనించినట్లు అయితే వెంటనే పోలీసులు సమాచారం అందించాలని కోరారు. పటిష్టమైన భద్రత, శాంతి భద్రతల పరిరక్షణకు జిల్లా పోలీసులు శాఖ నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ తనిఖీల్లో ఆర్ ఎస్ఐ ప్రసాద్, డాగ్ హ్యాండ్లర్ ప్రభాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

# వైసిపికి భారీ షాకిచ్చిన 'యాదాల'

**మొదటి పేజీ తరువాయి** జిల్లా టిడిపి అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నేతృత్వంలో నూతన సంవత్సరం తొలి వారంలో ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరనున్నారు. ఈ చేరికతో మేజర్ పంచాయతీ రాజకీయ ముఖచిత్రమే మారేలా ఉందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. అంతేకాకుండా మేజర్ పంచాయతీలోని జనాభా సైకిల్ ఎక్కేందుకు సిద్ధమయ్యారు. డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి వ్యూహాత్మక నేతృత్వంలో జరుగుతున్న ఈ చేరికలు కనిగిరి నియోజకవర్గంలో టిడిపి బలాన్ని మరింత పెంచనున్నాయని పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.

# వాడుకలో ఉన్న సశాన భూమిని అధికారికంగా కేటాయించాలి



తర్లుపాడు, మేజర్‌న్యూస్: స్థానిక తర్లుపాడు గ్రామ పరిధిలో ఉన్న నాయుడు పల్లి కాలనీ వాసులు తమకు దశాబ్దాలుగా అందుబాటులో ఉన్న స్మ శాన వాటిక భూమిని అధికారికంగా కేటాయించాలని కోరుతూ పరిపాలన శాఖ అధికారి బుర్రి చంద్రశేఖర్‌కి వినతిపత్రం అందజేశారు. నాయుడు పల్లి కాలనీలో నివసిస్తున్న హిందువులు, దళితులు గత 40 ఏళ్లుగా కలిసిమెలిసి జీవిస్తున్నారు. ఎవరైనా మరణించినప్పుడు తర్లుపాడు మార్కాపురం మెయిన్ రోడ్డు లోని సర్వే నెంబర్ 82/1 లో ఉన్న 1.76 ఎకరాలభూమినిస్మశానవాటికగా వినియోగిస్తున్నారు. గతంలోనేప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు ఈ స్థలాన్ని, స్మశాన వాటిక కోసం కేటాయించారని, గతంలో తహసీల్దార్‌కి విన్నవించగా వారు సర్వే నిర్వహించి హద్దురాళ్లు కూడా పాతారని గ్రామస్తులు గుర్తుచేస్తున్నారు. సుదీర్ఘకాలంగా వాడుకలో ఉన్నప్పటికీ, ఈ భూమికి సంబంధించి పూర్తిస్థాయిలోఅధికారిక పత్రాలు లేదా కేటాయింపు ప్రక్రియ పూర్తి కావాలని కాలనీవాసులు కోరుతున్నారు. ఇక్కడ 40 ఏళుగా నివసిస్తున్నాము. మా పూర్వీకుల నుండి ఈ 82/1 సర్వే నెంబర్ భూమినే స్మశా నంగా వాడుతున్నాము. ప్రభుత్వం స్పందించి ఈ 1.76 ఎకరాల భూమిని నాయుడు పల్లి కాలనీ వాసుల స్మశాన వాటికగా శాశ్వతంగా కేటాయించాలని తమ కాలనీ వాసుల అవ సరాలను దృష్టిలో ఉంచుకుని రెవెన్యూ అధికా రులు తక్షణమే స్పందించి, ఆ భూమిని స్మశాన వాటికగా నామకరణం చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని నాయుడు పల్లి గ్రామస్తులు వేడుకుంటున్నారు.



## డంపింగ్ యార్డు పరిశీలించిన డిఎల్‌డిఓ

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలోని అనికాళ్లపల్లె గ్రామంలో శుక్రవారం డివిజనల్ అభివృద్ధి అధికారి, మండల స్పెషలాఫీసర్ కె.శ్రీనివాసరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని చెత్త సంపద తయారీ కేంద్రంను అదేవిధంగా జిల్లా కలెక్టర్ డిసెంబర్ నెలను జలసురక్ష మాసం ప్రకటించినందున గ్రామంలో నీటి ట్యాంకులు, కుళాయిలు, పారిశుద్ధ్యం, బోరు మోటారుల నీటి నమూనా అదేవిధంగా స్వఛ్ఛమైనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎల్‌డిఓ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించడానికి జిల్లాకలెక్టర్ డిసెంబర్ నెలను ప్రత్యేక జలసురక్ష మాసంగా ప్రకటించారని నెలలో పదిహేను రోజులకు ఒకసారి ట్యాంకులు శుభ్రం చేయాలని అదేవిధంగా తాగునీటి వసతులు పరిశీలించి శానిటేషన్ చేయాలని అదేవిధంగా గ్రామాల్లో సేకరించిన చెత్తను డంపింగ్ యార్డు నందు తడిపొడి చెత్తలుగా వేరుచేసి సంపదలను సృష్టించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డియల్ డిఓ శ్రీనివాసరెడ్డి, యంపీడిఓ ప్రతాప్ రెడ్డి, సర్పంచ్ రాధాకృష్ణారెడ్డి,పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



## రమణమ్మకు మంత్రి స్వామి నివాళి

కొండేపి, మేజర్‌న్యూస్: మండలంలోని ముప్పవరం గ్రామంలో శుక్రవారం కొల్లూరి రమణమ్మ పెద్దకర్మకు రాష్ట్ర మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, టిడిపి నాయకులు దామచర్ల పూర్ణ చంద్రరావు పాల్గొని రమణమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సిపిఐ శత జయంతి వేడుకలు



పామూరు, మేజర్‌న్యూస్: శ్రమజీవుల హక్కుల పరిరక్షణ సమ సమాజ నిర్మాణ లక్ష్యాలతో సాగిన కమ్యూనిస్టు పార్టీ శత వసం తాల ప్రయాణం దేశ రాజకీయ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించిందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి, సిపిఐ మండల కార్యదర్శి పోతల ప్రభాకర్ అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ శతజయంతి వేడుకలో పట్టణంలో శుక్రవారం నిర్వహించారు. సీపీఐ ఆవిర్భావానికి నూరేళ్లు పూర్తయిన సందర్భంగా నెల్లూరు రోడ్డులోని గుజ్జుల ఎలమందా రెడ్డి భవన్ ఎరుపు రంగులు, విద్యుత్ కాంతులతో ముస్తాబు చేసి పార్టీ శ్రేణులు ఉత్సవ వాతావరణంలో కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా సీపీఐ సీనియర్ నాయకులు ఆకుల మోహన్‌రావు కేక్ కట్ చేయగా షేక్ నాగూర్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. కందుకూరు రోడ్డులోని మస్తానయ్య స్థూపం వద్దతో పాటు పట్టణంలోని పలు ప్రాంతాలు కాలనీల్లో ఎర్రజెండాలను ఎగరవేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి పోతుల ప్రభాకర్, సహాయ కార్యదర్శి పాలపర్తి మస్తాన్ రావు, వజ్రాల సుబ్బారావు, రాగిపాటి సూరిబాబు, పేతం రఘునాథ రెడ్డి, ఇర్రి వెంకట రెడ్డి, ప్రసాదు, చలివేంద్ర సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



## సోలిసిటర్ జనరల్‌ను కలిసిన సురేష్

దర్శి, మేజర్‌న్యూస్: మాజీ రాజ్యసభ సభ్యుడు, సుప్రీం కోర్టు, అదనపు సొలిసిటర్ జనరల్ కనకమేడల రవీంద్ర కుమార్‌ను ప్రకాశం జిల్లా టిడిపి మాజీ లీగల్ సభాధ్యక్షులు పరిటాల సురేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. విజయవాడలో టిడిపి ప్రకాశం జిల్లా మాజీ లీగల్ సెల్ అధ్యక్షుడు పరిటాల సురేష్ కలిసి ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో ఆంజనేయులు, నాగరాజు, శ్రీను పాల్గొన్నారు.



## చిన్నారులకు వ్యక్తిగత శుభ్రత వస్తువుల పంపిణీ

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పిపిటి క్రీస్తు సైన్యం చిల్డ్రన్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు, సామాజిక కార్యకర్త బుట్టి దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో పనుకుమడుగు చెంచు గిరిజన గూడెంలోని 70 మంది గిరిజన చిన్నారులకు వ్యక్తిగత పరిశుభ్రత వస్తువులైన టూత్ పేస్ట్, బ్రష్ సోప్స్, కొబ్బరి నూనె, షాంపులు, బిస్కెట్స్, అరటి పండ్లు పంపిణీ చేయడం జరిగింది. చిన్నారులకు పరిశుభ్రత గురించి, రోగాలు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గోన బొజ్జయ్య, గుదూరి దినకర్, గోన మణికుమార్, గూడెంలోని పెద్దలు దాసరి కోటయ్య, దాసరి గురవయ్య, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వెంకటసుబ్బయ్యకు టిడిపి నాయకులు సన్మానం



హనుమంతునిపాడు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని నందన వనం పంచాయతీ పాపిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు తెలుగుదేశం పార్టీ నాయకులు చీకటి వెంకటసుబ్బయ్యకి పార్లమెంట్ టిడిపి నూతన ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి నందనవనం పంచాయతీ బూత్ నెంబర్ 10 నుండి బూత్ కన్వీనర్ గిద్దా వెంకటేశ్వర్లు, పాపిరెడ్డి పల్లి మాజీ బూత్ కన్వీనర్, మండల ఎస్సీ సెల్ కార్యదర్శి మురహరి శ్రీనివాసులు, నందనవనం పంచాయతీ ప్రధాన కార్యదర్శి పరిశపోగు భాస్కర రావు, మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షులు పరిశపోగు కమలాకర్, నందనవనం మాజీ ఎంపిటిసి కొడవల కృపయ్య, పాపిరెడ్డిపల్లి టిడిపి సీనియర్ నాయకులు పి.ఇశ్రాయేలు, పి.అనీల్, పి.సురేష్, కెకెస్ సభ్యులు పరిశపోగు రోశయ్య, రావినూతన బాలు, ఆర్.రమేష్, ఆర్.ప్రతాప్ కుమార్, పి.అఖిల్, ఆర్.రవికుమార్, మండల సీనియర్ నాయకులు , కార్యకర్తలు, రావినూతన ఆర్‌కె, నందనవనం పంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొని శుభాకాంక్షలు తెలియచేశారు.



## ఎస్ వి ఆర్ ఎం డిగ్రీ కళాశాలలో క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్

నగరం, మేజర్ న్యూస్: ఐడియా జెన్ టెక్నాలజీస్ వెలగపూడి రామకృష్ణ మెమోరియల్ కాలేజ్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక నగరం ఎస్ వి ఆర్ ఎం డిగ్రీ కళాశాలలో ఈనెల 26వ తేదీన 7 కంపెనీలతో క్యాంపస్ రిక్రూమెంట్ డ్రైవ్ నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్య చౌదరి తెలిపారు. ఈ నియామక కార్యక్రమంలో సుమారు 200 మంది హాజరు కాగా అందులో 67 మంది ఆఫీస్ లెటర్స్ అందుకున్నారని కళాశాల ప్రిన్సిపల్ అనగాని హరికృష్ణ? వెల్లడించారు. ఈ రిక్రూట్మెంట్ డ్రైవ్ లో మొదలగు 7 ప్రముఖ కంపెనీ నీలు పాల్గొన్నట్లు ఆఫీస్ సూపరెంట్ అమరేష్ రెడ్డి మరియు కళాశాల ప్లేస్మెట్ సెల్ సభ్యులు తెలియజేశారు. సెలెక్ట్ అయిన వారిలో 44 మంది విద్యార్థులను టాటా ఎలక్ట్రానిక్ హోసూర్ కు సెలెక్ట్ అవడం అభినందనీయమని వాళ్ల పనిని బుచ్చయ్య చౌదరి మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ అనగాని హరికృష్ణ తెలిపారు.



## శ్రీవారి సన్నిధిలో టిడిపి యువనేత వెంకట స్వామి

సియస్‌పురం, మేజర్‌న్యూస్: తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామిని మండలంలో చెర్లోపల్లె పంచాయతీ సర్పంచ్, మండల తెలుగుయువత అధ్యక్షుడు కామనబోయిన ఆర్.వెంకట స్వామి దర్శించుకున్నారు. గురువారం బ్రేక్ దర్శనం సమయంలో శ్రీవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. వారిలో కామనబోయిన వెంకట స్వామి, సూర్యప్రకాష్, రామయ్య, తేజస్, జశ్వంత్, కె.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# భవిత స్కూల్ భవన నిర్మాణానికి భూమి పూజ



రేపల్లె, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో ప్రతి సమస్యను తన సమస్యగా భావించి అభివృద్ధి పదంలో నడపడంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ముందున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు అనగాని శివప్రసాద్ అన్నారు. శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రాంగణంలో సుమారు 29 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న భవిత స్కూల్ భవన నిర్మాణానికి మంత్రి సోదరుడు టిడిపి సీనియర్ నాయకులు అనగాని శివప్రసాద్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుతం ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో గల ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు కోసం నడుస్తున్న భవిత స్కూల్ ఇరుకుగా ఉండటంతో దివ్యాంగులు చిన్నారులు ఇబ్బంది పడుతూ ఉన్న విషయాన్ని మంత్రి అనగాని సత్యప్రసాద్ దృష్టికి సంబంధిత అధికారులు తీసుకువెళ్లడంతో స్పందించిన మంత్రి ఎస్టిమేషన్ తయారు చేయించి నూతనంగా భవన నిర్మాణానికి 29 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయించారు. అభివృద్ధి ధ్యేయంగా నిరంతరం నియోజకవర్గ ప్రజల కోసం పరితపిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భవిత స్కూల్ ప్రిన్సిపాల్ అనూరాధ సంబంధిత ఉపాధ్యాయులు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక రామకృష్ణ ఇంజనీరింగ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## మార్కాపురంలో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మార్కాపురం జిల్లాగా ప్రకటించబడినందుకు మా ప్రాంత ప్రజల తరపున మీకు కృతజ్ఞతలు తెలుపుతున్నాము. ఈ నిర్ణయం వల్ల పశ్చిమ ప్రకాశం ప్రాంత అభివృద్ధికి కొత్త దిశ లభించనుంది. అయితే, మార్కాపురం జిల్లాలోని గిద్దలూరు ప్రాంతం భౌగోళికంగా విస్తారంగా ఉండి, అనేక మండలాలు దూర ప్రాంతాల్లో ఉన్నాయి. రెవెన్యూ సంబంధిత పనుల కోసం ప్రజలు ఇప్పటికీ ఎక్కువ దూరం ప్రయాణించాల్సిన పరిస్థితి ఉంది. గిద్దలూరు పట్టణం రవాణా, పరిపాలనా సౌకర్యాలు కలిగిన కేంద్రంగా ఉండి, రెవెన్యూ డివిజన్‌కు అన్ని విధాలుగా అనుకూలంగా ఉంది. గిద్దలూరు కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తే, పరిసర మండలాల ప్రజలకు ప్రభుత్వ సేవలు సులభంగా అందుతాయి. ప్రజల అవసరాలను పరిగణలోకి తీసుకుని గిద్దలూరు రెవెన్యూ డివిజను వెంటనే ఏర్పాటు చేయవలసిందిగా మనస్ఫూర్తిగా కోరుతున్నామన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల




## ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారిగా డాక్టర్ సిహెచ్ నరేష్‌కుమార్


సూర్యప్రతినిధి, బాపట్ల

బాపట్ల జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారిగా డాక్టర్ సిహెచ్ నరేష్ కుమార్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ను మర్యాదపూర్వకంగా కలెక్టరేట్ లో కలిసి మొక్కను అందించారు. అనంతరం సంబంధితశాఖ కార్యాలయానికి వెళ్లి బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయంలోని అధికారులు, సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.



## అర్జీదారులే అతిథులు: ఎమ్మెల్యే

బాపట్ల, మేజర్,న్యూస్: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో విజన్ యాక్షన్ ప్లాన్ ఆఫీస్ నందు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ నలుమూలల నుండి ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో ఎమ్మెల్యే నరేంద్ర వర్మ కు విన్నవించుకున్నారు. సమస్యలతో ఊరి నుండి బయలుదేరిన ప్రజల వద్ద నుండి సమస్య విన్న బాపట్ల శాసనసభ్యులు నరేంద్ర వర్మ ప్రజల సమక్షంలోనే ఆ సమస్య నాదంటూ బాధ్యతగా పరిష్కరించే విధానాన్ని ప్రజలు నేరుగా చూడడంతో ఆనందాల వెల్లువలలో పల్లెకు బయలు దేరుతున్న ప్రజలు.




## మామిడాల రాములును పరామర్శించిన ఎమ్మెల్యే కొండయ్య

చీరాల, మేజర్‌న్యూస్: అనారోగ్య కారణంగా విజయవాడలోని సెంథిల్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న చీరాల మున్సిపాలిటీ 12వ వార్డు కౌన్సిలర్ మామిడాల రాములును చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మామిడాల రాములు ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అలాగే రాములు కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పి తన పూర్తి సహకారం ఎప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు.

# పల్లె ప్రగతికి 12 కోట్లు: ఎమ్మెల్యే వేగేశన

బాపట్ల, మేజర్‌న్యూస్: పల్లె ప్రగతికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. వాటి పరిపుష్టి కోసం అవసరమైన ప్రణాళిక రూపొందిస్తోంది. బాపట్ల నియోజక వర్గంలోని గ్రామపంచాయతీల్లో మౌలిక వసతుల రూపకల్పన కోసం 12 కోట్ల రూపాయలను మంజూరు చేసింది. ఆయా నిధులతో పంచాయతీల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేలా అధికారులు అవసరమైన ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు.



ఈనెల 27వ తేదీన నియోజకవర్గంలోని పలు గ్రామ పంచాయితీల్లో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారు. గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీల ఆధునీకీకరణ వివిధ అభివృద్ధి కార్యక్రమాలతోపాటు, అత్యవసరంగా పంచాయతీల్లో చేపట్టే పనులకు ఈ నిధులు ఖర్చు చేయనున్నారు. ఇప్పటికే పలు పంచాయతీల్లో చేపట్టే అభివృద్ధి పనుల వివరాల జాబితాను అధికారులు సిద్ధం చేశారు. అత్యవసర పనులకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చేలా ఈ నిధులు వెచ్చించాలని నిర్ణయించారు. ఎన్ ఆర్ జి ఎస్ పథకం కింద విడుదలైన నిధులతో గ్రామ సీమల అభి వృద్ధికి ఒక మంచి అవకాశం ఏర్పడిందని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. బాపట్ల నియోజకవర్గంలోని బాపట్ల, కర్లపాలెం, పిట్టలవానిపాలెం, మండలాల్లో ఒక పండుగ వాతావరణంలో పల్లె సీమల అభివృద్ధి చేపడుతున్నామని తెలిపారు. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో ప్రజా అవసరాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి ఆయా నిధులను వెచ్చిస్తామని వివరించారు. గ్రామాల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు. పంచాయతీల్లో అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి ఈ నిధుల వినియోగం ద్వారా ఒక మహర్దశ కలగబోతుందని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళలపై నేరాల నియంత్రణలో బాపట్ల జిల్లాకు అయిదో స్థానం

సూర్యప్రతినిధి, బాపట్ల

గంజాయి ఉత్పత్తుల నియంత్రణ, మహిళలపై నేరాల నియంత్రణలో బాపట్ల జిల్లా రాష్ట్రంలోనే ఐదో స్థానంలో నిలిచిందని కలెక్టర్ చెప్పారు. ఈ విషయంపై ఇటీవల కలెక్టర్ల సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నుంచి బాపట్ల జిల్లా ఎస్పీ ప్రశంసలు అందుకున్నారని అభినందించారు. మూడో స్థానంలో రావడానికి అధికారులు కృషి చేయాలన్నారు. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల భారిన యువత పడకుండా తప్పించగలిగామన్నారు. గుర్తించిన 71 ప్రాంతాలలో చిల్లచెట్ల తొలగింపు, సీసీ కెమెరాలు ఏర్పాటు, వినియోగంలో లేని భవనాలపై నిఘా ఉంచాలన్నారు. ఈగల్ టీం సమర్థంగా పనిచేస్తుందన్నారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాల నియంత్రణపై




పాఠశాలలు, కళాశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల నియంత్రణపై పటిష్టమైన చర్యలు తీసుకున్నామని జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్ తెలిపారు. గంజాయి వినియోగించే 71 ప్రాంతాలను పోలీసులు గుర్తించారన్నారు. ఈగల్ టీం సమర్థంగా పనిచేస్తుందన్నారు. మత్తు పదార్థాలు మాదక ద్రవ్యాలు నియంత్రణపై చేపట్టిన కార్యక్రమాలను ఆయన వివరించారు. గంజాయి ఉత్పత్తులు పూర్తిగా అరికట్టామన్నారు. ఒడిస్సా ప్రాంతం నుంచి గంజాయి దిగుమతి సైతం అరికట్టామన్నారు. ఆ రాష్ట్రం నుంచి పనులపై జిల్లాకు వచ్చిన కూలీలు ఉన్న ప్రాంతాలను గుర్తించి అవగాహన కల్పించాలన్నారు. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఆర్డీవో లు, డీఎస్పీలు, కమిటీలోని ఆయా శాఖల జిల్లా అధికారులు, స్వచ్ఛ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రహదారుల అభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయం

రేపల్లె, మేజర్‌న్యూస్: పట్టణ గ్రామీణ ప్రాంతాలలో అధ్వానం ఉన్న రహదారులను కూటమి ప్రభుత్వం సుందరంగా తీర్చిదిద్దుతుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఏ ఎస్ పి హిల్స్ లో బి పి ఎస్ ఎల్ ఆర్ ఎస్ నిధులు ద్వారా 25 లక్షలతో నిర్మించబోతున్న సి సి రహదారికి భూమి పూజ చేసేశారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ గత 100 సంవత్సరాల నుంచి రహదారికి నోచుకోని గ్రామాలకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ కృషితో నూతన రహదారులు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. ప్రతి గ్రామంలో ప్రతి వార్డులో రహదారుల నిర్మాణం చేపడుతున్నమని రహదారుల సమస్యలేని నియోజకవర్గంగా రేపల్లె నియోజకవర్గాన్ని





అభివృద్ధి పథంలో మంత్రి అనగాని నిలుపుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణ పశ్చిమ డెల్టా నీటి సంఘాల ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పంతాని మురళీధరరావు, మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారికి అనుసంధానం చేయాలి: కలెక్టర్ వినోద్‌కుమార్

సూర్యప్రతినిధి, బాపట్ల

పర్యాటక రంగం అభివృద్ధికి తీర ప్రాంతంలోని రహదారులను జాతీయ రహదారికి అనుసంధానించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. పర్యాటక రంగం అభివృద్ధి ప్రణాళికలో భాగంగా బాపట్ల, చీరాల, వేటపాలెం మండలాలలోని పొట్టి సుబ్బయ్య పాలెం, వాడరేవు, పాండురంగాపురం తదితర గ్రామాలలో శుక్రవారం ఆయన పర్యటించారు. తీర ప్రాంతాలలో ఒక కిలోమీటర్ మేర ప్రభుత్వ భూము లు, అసైన్డ్ భూములు, పట్టా భూములపై స్పష్టమైన వివ రాలు నివేదించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అందుకు సంబంధించిన మ్యాప్ లు సిద్ధం చేయాలన్నారు.



167 ఏ జాతీయ రహదారికి అన్ని రహదారులను అనుసంధానించడం ద్వారా పర్యాటక రంగం మరింతగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. అందుబాటులో ఉన్న ఆర్ అండ్ బి రహదారులు, పంచాయితీ రాజ్ రహదారులు, ప్రభుత్వ అతిథి గృహాలు, బీచ్ ల వద్ద ప్రభుత్వ భూముల వివరాలను ఇవ్వాలన్నారు. మాస్టర్ ప్లాన్ రూపొందించి ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. పొట్టి సుబ్బయ్య పాలెం నుంచి వాడరేవు వరకు ఒక క్లస్టర్ గాను, వాడరేవు నుంచి పాండు రంగాపురం వరకు రెండో క్లస్టర్ గా ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. హైదరాబాద్ సిటీ నుంచి ప్రజలు అత్యధికంగా బాపట్ల జిల్లాలోని బీచ్ లకు పర్యాటకులు అధికంగా వస్తున్నారని సర్వేలో తేలిందన్నారు. ఈ క్రమంలో రహదారులను మరింత అభివృద్ధి చేస్తే పర్యాటక ప్రాంతంగా బాపట్ల జిల్లా దిన దినాభివృద్ధి చెందుతుందన్నారు. ఆయన వెంట ఆర్డీవోలు గ్లోరియా, చంద్రశేఖర్, ఆర్ అండ్ బి డి అరుణకుమారి, పి ఆర్ డిఈ రాజన్ బాబు, తహసిల్దార్లు, ఇంజినీర్లు, సర్వేయర్లు ఉన్నారు.

# వైసిపి డ్రామాలకు కేంద్రం చెక్: అనూరాధ

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: పి పి విధా నంపై వైసీపీ నాయకులు చేస్తున్న డ్రామాలకు కేంద్రం చెక్ పెట్టిందని గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి సోమరౌతు అనూరాధ అన్నారు. శుక్రవారం ఈ సందర్భంగా భట్టిప్రోలు విలేకరులతో ఆమె మాట్లాడుతూ వైద్య..ఆరోగ్య రంగంలో పిపిపి విధానంపై గత వైసిపి ప్రభుత్వం చేసిన విమర్శలు,అసత్య ప్రచారాల నేపథ్యంలో కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా స్పష్టత ఇవ్వటం జరిగిందని ఆమె



అన్నారు. ఈ నేపథ్యంలో ఆంధ్ర రాష్ట్రంలో వైద్య సేవలను మెరుగు పరచటానికి పిపిపి విధానమే సరైన మార్గమని ఆమె ఆనందం వ్యక్తం చేశారు. దీని ద్వారా మౌలిక వసతులు పెరగడమే కాకుండా ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుతుందని రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్ కు కేంద్రమంత్రి ప్రకటించిన లేఖలో పేర్కొన్నారని అనురాధ తెలిపారు. ఈ ప్రాజెక్టులకు కేంద్రం ఆర్థిక ప్రోత్సాహకాలు కూడా అందిస్తుందని పిపిపి పట్ల ప్రభుత్వంపై భారం తగ్గి వైద్య సేవలో నాణ్యత పెరుగుతుందని మంత్రి తెలపటం రాష్ట్ర ప్రజలకు ఆనందం కలిగిస్తుందని ఆమె తెలిపారు.

# ప్రజా సమస్యలపై సిపిఐ నిరంతర పోరాటం



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యలపై సీపీఐ ప్రజల పక్షానే నిలబడి నిరంతరంగా పోరాటాలు చేస్తుందని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) 100వ ఆవిర్భావ వార్షికోత్సవాల ముగింపు సందర్భంగా శుక్రవారం రేపల్లె నియోజకవర్గం నిజాంపట్నం మండలం కూచినపూడిలో సీపీఐ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తన్నీరు సింగరకొండ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల వల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అటువంటి పరిస్థితుల్లో ప్రజల హక్కుల పరిరక్షణకు సీపీఐ అండగా నిలబడి ఉద్యమాలు చేపడుతుందని తెలిపారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వ హయాంలో రేషన్, మద్యం, ఇసుక మాఫియాలు విస్తరిస్తూ ప్రజల జీవితాలపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని విమర్శించారు. రాష్ట్రంలోని నిరుపేద కుటుంబాలందరికీ పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్ల చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రేపల్లె నియోజకవర్గం సీనియర్ నాయకులు బొర్రా నాగమల్లేశ్వరరావు, సీపీఐ రేపల్లె నియోజకవర్గం సీనియర్ నాయకులు బొర్రా నాగమల్లేశ్వరరావు, కుక్క కొక్కిలగడ్డల రాజు, వాకా శివయ్య, బొర్రా శ్రీరామమూర్తి, మోర్ల మునేశ్వరావు, జంపని ప్రసాదరావు, గాదె పోలయ్య పాల్గొన్నారు.



## మర్రిపాలెంలో 'పొలం పిలుస్తుంది'

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని మర్రిపాలెం గ్రామంలో వ్యవసాయ శాఖ వారు జిఏపి పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ పాల్గొని మట్టి నమూనా సేకరణ విధానం ప్రయోగ త్మాకంగా రైతుల పొలాల్లో మట్టి తీసే విధానం, ల్యాబ్ పంపించే విధానం, గురించి రైతులకు తెలియజేయడం జరిగింది. అలాగే విత్తన శుద్ధి గురించి తెలియజేసారు, సేంద్రియ ఎరువులు, పచ్చి రొట్ట పైర్ల అయినా జనము, పిల్లి పెసర విత్తనాలు వేసుకొని 30 రోజుల తరువాత భూమిలో కలియాదున్ని నాట్లయితే భూమి కి పై పాటుగా ఎరువులు అవసరం ఉండదు కాబట్టి రైతులందరు తొలకరి లో ముందుగా జనము పంటను వేసుకోవాలని తెలిపారు. విఏఏ వివి.పరిపూర్ణ, ఎన్‌జిఓ ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.



## పేదలకు అండ సిపిఐ జెండా

దర్శి, మేజర్‌న్యూస్: సిపిఐ నూరు సంవత్సరాల ముగింపు వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పలు ప్రాంతాల్లో సిపిఐ ఎర్రజెండాలు ఎగుర వేశారు. సిపిఐ సీనియర్ నాయకులు సిహెచ్ అరుణ జెండా ఆవిష్కరించారు. సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఆర్.కరుణానిధి మాట్లాడుతూ కార్మిక చట్టాలు, మహిళలకు రక్షణ చట్టాలు, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు, వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామి పథకం, వృద్ధులకు పింఛన్లు వంటి అనేక చట్టాలు, పథకాలు వచ్చాయంటే వాటి వెనుక సిపిఐ అలుపెరుగని పోరాటాలు, ఎందరో త్యాగధనుల త్యాగాలు దాగి ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె.హనుమంతరావు, సిపిఐ దర్శి పట్టణ కార్యదర్శి జూపల్లి కోటేశ్వరరావు, సిపిఐ సీనియర్ నాయకులు కల్లూరు పెద్ద అంజనేయులు, ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సన్నిబోయిన రామాంజి యాదవ్, ఎఐటియుసి నాయకులు సింగరకొండ శ్రీను, బొల్లవరపు విజయ్, సిహె చ్ అరుణ, అంజమ్మ, భాగ్యమ్మ, శాఖ సభ్యులు పాల్గొన్నారు.

# వంగవీటి మోహనరంగా వర్ధంతి వేడుకలు



మార్కాపు,రం, మేజర్‌న్యూస్: పట్టణం కాపు భవన్ నందు జనసేన నాయకులు విజయరావు నరసింహారావు ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ వంగవీటి మోహనరంగా 37వ వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఇమ్మడి కాశీనాథ్ మాట్లాడుతూ పేదల పాలిట పెన్నిధి, పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసి వారి జీతాన్ని త్యాగం చేసిన ఆ మహనీయుడిని స్మరించుకుంటూ, భవిష్యత్‌లో యువత వారిని ఆదర్శంగా తీసుకోని ముందుకు సాగాలని తెలియజేశారు. అనంతరం మార్కాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు ఫలాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పీవీ కృష్ణారావు, రఘుపతి శివ, మర్రి రమణ, తిరుపతయ్య, జనసేన జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసరావు, పిన్నెబోయిన శ్రీనివాసులు, దుగ్గి రామిరెడ్డి, మట్టం శ్రీనివాసులు, బెల్లంకొండ గోపి, బెల్లంకొండ రామకృష్ణ, మిరియాల వాసవి, ఆకుల గురవయ్య, ఆకుల వెంకట్, ఆకుల గిరి మరియు తదితరులు పాల్గొన్నారు.

## హక్కుల సాధనకు కార్మిక సంఘాల ఐక్యం తప్పనిసరి



పామూరు, మేజర్‌న్యూస్: దేశ సంపదను సృష్టిస్తున్న కార్మికుల హక్కులను కాలరాస్తూ బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గాన్ని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని సిఐటియు మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు సయ్యద్ హనీఫ్ అన్నారు. సిఐటియు అఖిల భారత 18వ మహాసభలను జయప్రదం చేయాలని పామూరు సుందరయ్య భవనం సెంటర్‌లో నిర్వహించిన ప్రచార జాతాను హనీఫ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్తులను కార్పొరేట్ శక్తులకు తక్కువ ధరలకు అమ్మేస్తూ కార్మికుల కడుపు కొడుతున్నారన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి కొమ్ము కాస్తూ అదే విధానాలను అమలు చేస్తుందన్నారు. ఈ విధానాలకు కార్మికులు, ప్రజలు తగిన బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యం.రమేష్, నాయకులు వై.మాలకొండయ్య, మండల కన్వీనర్ బత్తుల నాగేశ్వరరావు, హెచ్.మాల్యాద్రి, సిహెచ్ వెంకటేశ్వర్లు, ఏ.శ్రీనివాసులు, పిచ్చిరెడ్డి, మహబూబ్ సుభాని పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు పరిశీలించిన మున్సిపల్ ఛైర్మన్ నారపుశెట్టి



దర్శి, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఛైర్మన్ నారపుశెట్టిట పిచ్చయ్య పరిశీలించారు. మున్సిపల్ పరిధిలోని 15 ఛైర్మన్ పర్యటించారు. మున్సిపల్ ఛైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సైడ్ డ్రైన్స్ పనులను పరిశీలించారు. సిసి రోడ్ల కొంత మేర అవసరం ఉండడంతో వాటిని పరిశీలించారు. పలు చోట్ల వీధి లైట్లను ఏర్పాటుకు అధికారులు ఆదేశించారు. ఈ పర్యటనలో మున్సిపల్ ఏఈ శ్రీరామమూర్తి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సుభాని, శ్రీనాథ్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యాలయంలో రంగా వర్ధంతి



సియస్‌పురం, మేజర్‌న్యూస్: పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, కాపు వర్గాల ఆరాధ్య దైవం స్వర్గీయ వంగవీటి మోహనరంగా వర్ధంతి వేడుకలను శుక్రవారం మండల కేంద్రమైన సియస్‌పురంలోని మండల టిడిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వంగవీటి రంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ రంగా ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు ఇండ్ల వెంకట సత్యం, జనసేన అధ్యక్షుడు జానపాటి రాజా, జర్నలిస్టు యస్వీ నాయుడు, సత్యం, రాయుడు, పలువురు రంగా అభిమానులు పాల్గొన్నారు.



## వంగవీటి మోహన్‌రంగాకు ఘన నివాళులు

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: కాపు నాయకులు వంగవీటి మోహన్‌రంగా 37వ వర్ధంతి వేడుకలు ఇంకొల్లులో ఘనంగా నిర్వహించారు. కాపు నాయకుడు రంగుల వెంకటేశ్వర్లు ఆఫీసు వద్ద రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా 100 మందికి అన్నదానం చేశారు. నివాళులర్పించిన వారిలో పొన్నగంటి జానకీరామారావు, బండారు ప్రభాకర్ రావు, షేక్ మోదిన్‌బాష, శ్రీనివాసరావు, రామోజిరావు, లక్ష్మీ నరేంద్ర, కరీముల్లా, బాజీ, రమేష్, టైగర్, నాగరాజ కుమారి, లక్ష్మీ ప్రియాంక తదితరులు ఉన్నారు.




## స్వర్ణ గ్రామంలో టిడిపి జనసేన ఫ్లెక్సీల చించివేత

కారంచేడు, మేజర్‌న్యూస్: కారంచేడు మండలం స్వర్ణ గ్రామంలో టిడిపి ఫ్లెక్సీల చించివేత ఘటన కలకలం రేగింది. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు రాష్ట్ర ఎడ్యుకేషన్ బోర్డు డైరెక్టర్ శ్రీహరి ఉన్న ఫ్లెక్సీలను గుర్తు తెలియని వ్యక్తులు చించి వేయడంతో టిడిపి, జనసేన నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఫ్లెక్సీలు చించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



## గుంతలమయంగా కారంచేడు ఆదిపూడి రహదారి

కారంచేడు, మేజర్‌న్యూస్: కారంచేడు గ్రామం నుండి ఆదిపూడి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిపై ప్రయాణం చేయాలంటే వాహనదారులు జంకుతున్నారు. నిత్యం వందలాది వివాహనాలు రాకపోకలు కొనసాగించే ఈ రహదారి పూర్తిగా గుంతల మయం అవ్వడంతో ఇబ్బందులు ఎదుర్కో వాల్సి వస్తుందని వాహనదారులు వాపోతున్నారు. ఈ రహదారిపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడంతో ప్రమాదాల నిలయంగా మారాయని అంటున్నారు. రహదారి గుంతలమయం కావడం రహదారికి ఇరువైపులా పంట కాలువలు ఉండడంతో రాత్రి వేళలో ఈ మార్గం కుండా పయనించాలంటే ఎక్కడ ప్రమాదాలు జరుగుతాయో భయంగా ఉందని అంటున్నారు ఎప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి మరమ్మత్తులు చేయాలని కోరుతున్నారు.

## నేడు కుంకలమర్రులో భూముల రీసర్వే



కారంచేడు, మేజర్‌న్యూస్: కారంచేడు మండలం కుంకలమర్రు గ్రామంలో భూముల రీసర్వే గ్రామ సభ కార్యక్రమం శనివారం నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ నాగరాజు తెలిపారు. భూ విస్తరణలో తేడాలు , ఆన్లైన్లో నమోదు కాకపోవడం పేర్లలో తప్పులు హద్దుల నిర్ణయంలో తేడాలు తదితర సమస్యలను రైతులు భూముల రీ సర్వే గ్రామసభ ద్వారా పరిష్కరించుకోవచ్చని అన్నారు. గ్రామంలోని రైతులందరూ భూముల రీసర్వే గ్రామ సభ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి: ఎస్పీ

**సూర్య ప్రతినిధి బాపట్ల**





రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని, లేనిపక్షంలో పీడీ చట్టం ప్రయోగించి జిల్లా బహిష్కరణ విధించడానికి కూడా వెనకాడబోమని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ హెచ్చరించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా బాపట్ల జిల్లా ఎస్పీ శుక్రవారం బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ముందుగా పోలీసు సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం స్టేషన్ పరిసరాలు, రైటర్ గది, కంప్యూటర్ రూమ్, వివిధ కేసులలో సీజ్ చేయబడిన ప్రాపర్టీని భద్రపరిచే గది, ఉమెన్ హెల్ప్ డెస్క్ తదితర విభాగాలను పరిశీలించారు. అత్యవసర నంబర్లకు వచ్చిన కాల్స్‌కు పోలీసులు ఏ విధంగా స్పందిస్తున్నారో, కాల్ వచ్చిన తరువాత ఎంత సమయంలో సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నారో వివరంగా ఆరా తీశారు. ఉమెన్ హెల్ప్ డెస్క్‌లో నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించి, రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరుగుతున్న నేరాలు, వాటిని నియంత్రించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. గ్రామ సచివాలయ మహిళా పోలీసులతో ప్రత్యేకంగా మాట్లాడి వారి విధుల నిర్వహణపై ఆరా తీశారు. మహిళా పోలీసులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వ్యవహరించి, మహిళా సంబంధిత ఫిర్యాదులపై వేగంగా స్పందించాలని, గంజాయి లేదా ఇతర అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించిన సమాచారం స్టేషన్ ఎస్‌హెచ్‌ఓకు తెలియజేయాలన్నారు. బాపట్ల డీఎస్పీ జి. రామాంజనేయులు, ఎస్‌బీ ఇన్స్పెక్టర్ జి. నారాయణ, బాపట్ల రూరల్ ఇన్స్పెక్టర్ కె. శ్రీనివాసరావు, ఎస్ఐ ఎం. శ్రీనివాసులు పోలీసు అధికారులు పాల్గొన్నారు.



## ఘనంగా మోహనరంగా వర్ధంతి వేడుకలు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం, యాజలి గ్రామం లో వంగవీటి మోహనరంగా 37 వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. కాపు కమ్యూనిటీ హాల్ వద్ద ఉన్న వంగవీటి మోహనరంగ విగ్రహానికి బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాపు సేవా సంఘం అధ్యక్షులు ఇక్కుర్తి శ్రీనివాసరావు, కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ చైర్మన్ ఇక్కుర్తి చక్రపాణి, తాండ్ర శ్రీరామ్, సూరా లక్ష్మీనారాయణ, ఏలూరి నాగేశ్వరరావు, బొప్పిసం శ్రీనివాసరావు, ఇక్కుర్తి ప్రసాద్, మడసాని లీలా కృష్ణ, మైలా గోపి, కాపు సేవా సంఘం పెద్దలు. నాయకులు రంగ అభిమానులు పాల్గొన్నారు.



## గుర్రం మురహరిరావుకు సన్మానం

రేపల్లె, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీలో కష్టపడే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. శుక్రవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బాపట్ల జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ ఉపాధ్యక్షులు గా నియమితులైన గుర్రం మురహరి రావును ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ కార్యకర్తల కష్టసుఖాలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వారికి అన్ని విధాల అండగా ఉంటూ వారి కుటుంబ సభ్యునిగా మంత్రి అనగాని కుటుంబం ఉంటుందని పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పించేందుకు మంత్రి అనగాని నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక రామకృష్ణ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వంగవీటి మోహనరంగా 37వ వర్ధంతి



చీరాల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా చీరాలలో వంగవీటి మోహన రంగా 37వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. రాధా రంగా మిత్రమండలి బాపట్ల జిల్లా అధ్యక్షులు లిగోకుల్ కిరణ్ బాబు ఆధ్వర్యంలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదుట గల రాధా రంగా మిత్రమండలి కార్యాలయంలో శుక్రవారం ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వంగవీటి మోహన రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కొత్తపేట మాజీ సర్పంచ్ చుండూరు వాసులి మాట్లాడుతూ, వంగవీటి రంగా బడుగు, బలహీన వర్గాలకు మాత్రమే కాకుండా ఎస్సీ వర్గాలకు కూడా ఎంతో సేవలు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల నాగేశ్వరరావు, గూడూరు శివరాం ప్రసాద్, పోలకం చంద్రశేఖర్, తోట కోటేశ్వరి, ఎం. వీరమ్మ, డా. ఉగిరాల మార్కండేయులు, లాయర్ పుల్లయ్య, చుండూరు రామకృష?, పాపిశెట్టి అంజిబాబు, రిటైర్డ్ ఎస్సై పుల్లయ్య నాయుడు, తన్నీరు ప్రసాద్, తిరుమలశెట్టి హనుమయ్య, మనోజ్, తోట చక్రవర్తి, గోపీ, తదితరులు పాల్గొన్నారు

## చీరాల మునిసిపల్ కమిషనర్‌గా డానియేలు జోసఫ్



చీరాల, మేజర్‌న్యూస్: చీరాల మునిసిపాలిటీ నూతన కమిషనర్‌గా డానియేలు జోసఫ్ నియమితులయ్యారు. ప్రస్తుతం ఇక్కడ విధులు నిర్వహిస్తున్న కమిషనర్ అబ్దుల్ రషీద్‌ను బదిలీ చేస్తూ శుక్రవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కాగా అబ్దుల్ రషీద్‌కు ప్రస్తుతం ఎలాంటి కొత్త ఉద్యోగ బాధ్యతలు అప్పగించలేదని తెలిసింది. నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించనున్న డానియేలు జోసఫ్ సోమవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టానున్నారు. ఈ నేపథ్యంలో పట్టణ అభివృద్ధి, పారిశుద్ధ్యం, మౌలిక వసతుల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేస్తారని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఎరువులు అధిక ధరలకు అమ్మిన వారిపై చర్యలు




రేపల్లె, మేజర్‌న్యూస్: ఎరువులను అధిక ధరలకు విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సహాయ వ్యవసాయ సంచాలకులు అద్దేపల్లి లక్ష్మి హెచ్చరించారు శుక్రవారం స్థానిక కార్యాలయంలో ఎరువుల విత్తనాల పురుగుమందుల డీలర్లకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ డి ఏ లక్ష్మి మాట్లాడుతూ డీలర్లు అందరూ కూడా స్టాక్ బోర్డులు మెయింటైన్ చేయాలని అలాగే ఎవరైతే అధిక ధరలకు అమ్మితే వారిపైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే టోల్ ఫ్రీ నెంబర్ కంట్రోల్ రూమ్ నెంబర్లను వారి యొక్క స్టాక్ బోర్డులు వివరాలను కూడా అన్నీ కూడా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహేష్ బాబు మాట్లాడుతూ అందరూ తప్పనిసరిగా రికార్డ్లన్ని సరిగా ఉండేలాగా చూసుకోవాలని ఏదైనా అమెండ్మెంట్ లో ఉన్నట్లయితే చేసుకోవాలని తెలిపి ఉన్నారు. యూరియా కృత్రిమ కొరత సృష్టించ కుండా రైతులందరికీ కూడా ఎంఆర్పి ధరలకు అందించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల లో ఇన్పుట్ డీలర్లు పాల్గొన్నారు.

## రెవెన్యూ డివిజనల్‌కు తగిన ప్రాధాన్యత కల్పించాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె డివిజన్ ఏర్పడి సంవత్సరాలు గడుస్తున్నాయని డివిజన్ కు తగ్గ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని పట్టణ ఆదర్శ వేదిక కార్యదర్శి యడ్లపల్లి కిషోర్ బాబు కోరారు. శుక్రవారం ఆదర్శ వేదిక కమిటీ సమావేశం సందర్భంగా యడ్లపల్లి మాట్లాడుతూ పట్టణంలో కేంద్రీయ విద్యాలయం ట్రిబుల్ ఐటీ ఇంజనీరింగ్ లాంటి విద్యా సంస్థలు ఏర్పాటు చేయడం ద్వారా తీర ప్రాంతంలో విద్యకు అధిక ప్రాధాన్యత కల్పించినట్లు ఉంటుందన్నారు నియోజకవర్గంలో తీర ప్రాంతానికి కేంద్ర బిందువుగా ఉన్న ప్రభుత్వ వైద్యశాలను 100 పడకల వైద్యశాలగా ఏర్పాటు చేయాలని తీర ప్రాంతంలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే విధంగా చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేయాలని కోరారు. పెనుమూడి మోర్తోట ను ఆధ్యాత్మిక కేంద్రాలుగా అభివృద్ధి పరిచి పర్యాటకులకు అవకాశం కల్పించాలని కోరారు. ఇసుకపల్లి సెంటర్ నుంచి అక్కిలేరు వంతెన వరకు అంకమ్మ చెట్టు వద్ద నుంచి పేటేరు వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతున్న మంత్రి అనగాని సత్యప్రసాద్ ను కలిసి కోరుతామని వారు తెలిపారు. అధ్యక్షులు బివి మోహన్ రావు, కూనపరెడ్డి వెంకటేశ్వర్లు, కొడాలి ఆనంద్, సాయి కృష్ణమాచార్యులు, సాంబశివరావు, నటరాజ్ పాల్గొన్నారు.



## రంగా ఆశయ సాధనకు కృషి చేద్దాం

రేపల్లె, మేజర్‌న్యూస్: బడుగు, బలహీన వర్గాల నాయకుడు దివంగత స్వర్గీయ వంగవీటి మోహన రంగా ఆశయాల సాధన కోసం కృషి చేద్దాం అని నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త మత్తి భాస్కరరావు స్పష్టం చేశారు. శుక్రవారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో వంగవీటి మోహన రంగా 37వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. అంకమ్మ చెట్టు వద్ద ఉన్న వంగవీటి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం వంగవీటి మోహన రంగా చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ప్రజలకు అండగా తాము నిలబడతామని తెలిపారు. వంగవీటి మోహన రంగా కేవలం ఒక కులానికి సంబంధించిన వ్యక్తి కాదని, అణగారిన వర్గాలకు అండగా నిలిచిన మహా నాయకుడు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో, జనసేన నాయకులు గరికపాటి వెంకటగిరిధర్, మెండు వెంకటసుబ్బారావు, ఆళ్ల సూరిబాబు, బత్తుల మల్లి, బిజెపి నాయకులు పిన్ని సాంబశివరావు పాల్గొన్నారు.

## కూచినపూడిలో రంగా వర్ధంతి



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ప్రజల హక్కుల కోసం అన గారిన వర్గాల ఆత్మ గౌరవం కోసం నిరంతరం పోరాడిన ధీరుడు రాజకీయాలలో విలువలు, ధైర్యం, నీ బద్ధతకు ప్రతీకంగా నిలిచిన నాయకుడు వంగవీటి మోహనరంగా అని రేపల్లె నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కొలసాని రాము తెలిపారు. ఈ కార్యక్రమం టిడిపి పార్టీ గ్రామ యూత్ అధ్యక్షులు ఇమ్మడిశెట్టి శ్రీనివాసరావు మరియు గాదే శివ సోలియర్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కొలసాని రాము పాల్గొని ముందుగా రంగ విగ్రహానికి పూల దండలు వేసి నివాళులర్పించారు. గ్రామ ప్రజలకు పులిహోర అన్నదాన కార్యక్రమం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇమ్మడిశెట్టి శ్రీనివాసరావు, కొలసాని చెన్నయ్య, జనసేన నాయకులు, కూటమి నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## దేశ భవిష్యత్తు కు పునాది బాలలే

అమృతలూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: దేశ భవిష్యత్తుకు పునాది భారత దేశ బాలలే నని ప్రధాని మోడీ చేస్తున్న ప్రసంగాన్ని మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విధులు నిర్వహిస్తున్న అంగన్వాడీ సిబ్బంది వీక్షించారు. శుక్రవారం వీడియో కానారేన్స్ ద్వారా డిసెంబర్ 26వ తేదీన వీర్ బాల్ దివాస్ 2025 వేడుకలను నిర్వహించారు. భారతదేశ భవిష్యత్తుకు పునాదిగా ఉన్న పిల్లలను గౌరవించేందుకు జాతీయస్థాయిలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి ద్వారా దేశవ్యాప్తంగా ఆడపిల్లలను ఉద్దేశించి ప్రసంగం మరియు ప్రధాన మంత్రి జాతీయ పురస్కారం రూపొందిన పిల్లలతో సంభాషించారు. కొల్లూరు, భట్టిప్రోలు, చుండూరు, అమృతలూరు మండలాల పరిధిలోని సెక్టార్ సూపర్వైజర్లు అంగన్వాడి కార్యకర్తలు తమ సమీపంలోనే సచివాలయులు, సెల్ ఫోన్ల ద్వారా ప్రధాని ప్రసంగాన్ని వీక్షించారు.